ప్రజాజ్యోతి
కరీంనగర్
రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి
శుక్రవారం 04 సెప్టెంబర్ 2026 www. praja jyothi news.com పేజీలు:23



2 లో

## కల్వకుంట్ల కుటుంబం రాష్ట్రానికి బాకీ ఉంది



# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తాం

- ఇంటి నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేసుకోవాలి
- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

"సిరిసిల్లలో 710 మందికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేసిన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి సెప్టెంబర్ -03(ప్రజాజ్యోతి)**

అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని, సొంత ఇంటి కల సాకారం చేస్తామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు.మొదటి విడత కింద మంజూరు అయి నిర్ణీత సమయంలో ఇండ్లు నిర్మించుకొని వారి స్థానంలో నూతనంగా 710 మందికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ధ్రువ పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని తెలంగాణ గృహ నిర్మాణ సంస్థ ఆద్వర్యంలో సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని సాయి మణికంఠ ఫంక్షన్ హాల్ లో గురువారం నిర్వహించగా, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.

మిగతా 2 లో

## ప్రజా సంక్షేమమే లక్ష్యంగా

# ప్రభుత్వ పరిపాలన



- 25 లక్షల మంది రైతులకు రెండు లక్షల లోపు రుణమాఫీ.- ప్రతి నియోజకవర్గానికి 6500 ఇందిరమ్మ ఇండ్లు.- 9 లక్షల మందికి రేషన్ కార్డులు.- 53 లక్షల కుటుంబాలకు ఉచిత విద్యుత్.
- 43 లక్షల మందికి చేయూత పెన్షన్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీది.- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

2 లో

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తాం

మొదటిపేజీ తరువాయి

జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీలు, ఆయా మండలాల లబ్ధిదారులకు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్, అధికారులతో కలిసి మంజూరు పత్రాలు అందజేశారు.ఆయా మండలాల వారికి స్టాళ్లు ఏర్పాటు చేసి.. అధికారులు మంజూరు పత్రాలు పంపిణీ చేశారు. స్టాళ్లలో ఈ పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పరిశీలించారు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నామని తెలిపారు. పేదవాడి సొంత ఇంటి కల నెరవేరుస్తున్నామని వివరించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంతో పేదవాడి సొంత ఇంటి కల నెరవేరుతుందని స్పష్టం చేశారు. అలాగే ఆయా గ్రామాలు, మున్సిపాలిటీల పరిధిలో కూలీలకు ఉపాధి, వివిధ వృత్తుల వారికి పని, దుకాణదారులకు వ్యాపార లావాదేవీలు కొనసాగుతు న్నాయని వెల్లడించారు. జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు ముమ్మరంగా సాగుతున్నాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో సంక్షేమ, అభివృద్ధి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, వ్యవసాయానికి ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం విజయవంతంగా అమలు చేస్తున్నామని వెల్లడించారు. పథకాల అమలులో రాష్ట్రం ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా ఉందని తెలిపారు. తమిళనాడులో ఉచిత విద్యుత్, కేరళలో ఉచిత బస్సు లాంటి పథకాలు అమలు చేస్తున్నారని వివరించారు. రైతులకు రూ.రెండు లక్షల వరకు రుణ మాఫీ చేశామని తెలిపారు. నూతన రేషన్ కార్డులు జారీ చేస్తున్నామని వెల్లడించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. నూతన పెన్షన్లు ఇచ్చేందుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామని పేర్కొన్నారు. అన్ని వర్గాల అభ్యున్నతి లక్ష్యంగా ప్రభుత్వం పథకాలు అమలు చేస్తుందని వివరించారు. జిల్లాలోని ధార్మిక, కార్మిక క్షేత్రాల అభివృద్ధికి పక్కా ప్రణాళికతో ముందుకు వెళు తున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పొందిన వారు ఇండ్లు వేగంగా పూర్తి చేసుకోవాలని పిలుపు నిచ్చారు.

### సొంత ఇల్లు ప్రతి ఒక్కరి కల

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ... సొంత ఇల్లు నిర్మాణం ప్రతి ఒక్కరి కల అని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పొందిన వారు ప్రభుత్వం నిర్ణయించిన విస్తీర్ణంలో ఇల్లుకు త్వరితగతిన ముగ్గు పోసుకోవాలని సూచించారు. ప్రతి మండల కేంద్రంలోని మోడల్ హౌస్ లను తప్పనిసరిగా సందర్శించాలని, ప్రభుత్వం ఇచ్చే రూ. ఐదు లక్షల ఆర్థిక సహాయంతోనే ఇల్లు పూర్తి చేసుకోవాలని పిలుపు నిచ్చారు. రెండో విడత కింద ప్రతి నియోజకవర్గానికి 2,000 ఇండ్లు చొప్పున మంజూరు చేసిందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునే వారికి నాలుగు దశల్లో మొత్తం రూ. ఐదు లక్షల ఆర్థిక సహాయం బ్యాంక్ ఖాతాల్లో జమ అవుతుందని వెల్లడించారు. పంచాయతీ కార్యదర్శి, హౌసింగ్ అధికారులు లబ్ధిదారుల ఇంటికి వచ్చి ఇండ్ల నిర్మాణ దశల ఫోటోలు తీస్తారని తెలిపారు. ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసి.. గృహ ప్రవేశాలు చేసి.. ఆనందంగా ఉండాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ చైర్మన్లు జిందం కళ, పుల్కం రాజు, మార్కెట్ కమిటీ చైర్మన్లు తిరుపతి, ఎల్లయ్య, రాజు, స్వరూప, సబేరా బేగం, రాణి, రాములు నాయక్, విజయ, హౌసింగ్ పీడీ వెంకట మాధవ రావు, సిరిసిల్ల ఆర్డీఓ శ్రీధర్ బాబు, తహసీల్దార్ మహేష్, కౌన్సిలర్లు, సర్పంచులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# కల్వకుంట్ల కుటుంబం రాష్ట్రానికి బాకీ ఉంది

మొదటిపేజీ తరువాయి

**- బాకీ కార్డు పేరుతో బీఆర్ఎస్ దుష్ప్రచారం- ఇది ఫామ్‌హౌస్ పాలన కాదు ప్రజా పాలన**

**- రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్- ప్రతిపక్ష నేతగా కేసీఆర్ విఫలం ఎమ్మెల్యే, ప్రతిపక్ష నేత పదవులకు రాజీనామా చేయాలి**

**వేములవాడ,సెప్టెంబర్,03:ప్రజాజ్యోతి.**

బీఆర్ఎస్ పార్టీ బాకీ కార్డు పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తోందని, ఆ పార్టీ చేస్తున్న దుష్ప్రచారాన్ని ప్రజలు నమ్మవద్దని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు..గత పది సంవత్సరాలగా ప్రతి పక్ష నేతగా కేసీఆర్ పూర్తిగా విఫలం ఆయన నేపథ్యంలో గురువారం వేములవాడ పట్టణంలో కేసీఆర్ రాజీనామా చేయాలని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సుమారు 500 మీటర్ల భారీ ఫ్లెక్సీ ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొని నిరసన తెలిపారు..ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం ఎదుర్కొన్న వైఫల్యాలను, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించేందుకే ఈ ప్రదర్శన నిర్వహించినట్లు తెలిపారు. గత ప్రభుత్వాలు అమలు చేసిన పథకాలను రద్దు చేయకుండా, కొత్తగా 120కి పైగా కార్యక్రమాలు, పథకాలను ప్రజల కోసం అమలు చేస్తున్నామని పేర్కొన్నారు..

### తెలంగాణకు బాకీ పడ్డది బీఆర్ఎస్ కుటుంబమే

తెలంగాణ సమాజానికి బాకీ పడ్డది కాంగ్రెస్ ప్రభుత్వం కాదని, కల్వకుంట్ల కుటుంబం, బీఆర్ఎస్ పార్టీయేనని విప్ విమర్శించారు..2014లో తెలంగాణ రాష్ట్ర అప్పు సుమారు రూ.75 వేల కోట్లు ఉండగా, బీఆర్ఎస్ పదేళ్ల పాలన అనంతరం రాష్ట్రాన్ని భారీ అప్పుల్లోకి నెట్టిందని ఆరోపించారు. తెలంగాణ ఉద్యమ నినాదంతో అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్.. అనంతరం తెలంగాణ రాష్ట్ర సమితి పేరును భారత రాష్ట్ర సమితిగా మార్చడం ద్వారా తెలంగాణ ప్రజలతో ఉన్న అనుబంధాన్ని తెంచుకుందని అన్నారు.ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లో ప్రతిపక్ష నేతగా కేసీఆర్ ప్రజల తరపున నిర్మాణాత్మక సూచనలు చేయాలని అన్నారు. ప్రతిపక్ష నేతగా బాధ్యతలు నిర్వర్తించకుండా ఫామ్‌హౌస్‌కే పరిమితమవుతున్నారని విమర్శించారు. ప్రజా సమస్యలపై అసెంబ్లీలో గళం వినిపించలేని కేసీఆర్ వెంటనే ప్రతిపక్ష నేత పదవితో పాటు ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం 1000 రోజుల్లోనే అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిందని తెలిపారు. రైతులకు రుణమాఫీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, కొత్త రేషన్ కార్డులు, సన్నబియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇళ్లు తదితర కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు.రైతులకు భారీ స్థాయిలో రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు సవాళ్లతో ఉన్నప్పటికీ ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజల విశ్వాసాన్ని ప్రభుత్వం చూరగొంటోందని తెలిపారు.కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ ఉపఎన్నికలు, మున్సిపల్, సర్పంచ్, ఎంపీ ఎన్నికలు తదితర సందర్భాల్లో కాంగ్రెస్‌కు ప్రజల నుంచి లభించిన మద్దతే రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై ప్రజల విశ్వాసానికి నిదర్శనమని అన్నారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ సూచనలు, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ మార్గదర్శకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందని చెప్పారు.మూసీ ప్రక్షాళన, రీజినల్ రింగ్ రోడ్డు, మెట్రో విస్తరణ, ఫోర్త్ సిటీ అభివృద్ధి, రాష్ట్రానికి పెట్టుబడుల ఆకర్షణ వంటి కార్యక్రమాలతో తెలంగాణను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు..కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తోందని, ఆరు గ్యారెంటీల అమలుపై ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని నాయకులు తెలిపారు. ప్రజలకు వాస్తవాలను వివరించేందుకే ఈ భారీ ఫ్లెక్సీ ప్రదర్శన చేపట్టామని అన్నారు.ఇది ఫామ్‌హౌస్ పాలన కాదు.. ప్రజా పాలన అని రాబోయే రోజుల్లోనూ తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం, ప్రజా పాలనే కొనసాగుతుందని ధీమా వ్యక్తం చేశారు.

# ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వ పరిపాలన

మొదటిపేజీ తరువాయి

**గంగాధర సెప్టెంబర్ 03: (ప్రజా జ్యోతి)**

ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి టిఆర్ఎస్ పార్టీ నాయకులు కళ్ళల్లో నిప్పులు పోసుకుంటున్నారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల సంక్షేమ పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా గురువారం గంగాధరలో నిర్వహించిన సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సత్యం పాల్గొన్నారు. ఈ సందర్భంగా గంగాధర మండల కేంద్రం నుండి మధురానగర్ చౌరస్తా వరకు రెండు కిలోమీటర్లు ర్యాలీ నిర్వహించారు. మండల కేంద్రంలో బాబు జగ్జీవన్ రామ్, మధురానగర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహాలకు ఎమ్మెల్యే పూలమాల వేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 1000 రోజుల సంక్షేమ పాలన పూర్తి చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని 25 లక్షల మంది రైతులకు రెండు లక్షల లోపు రుణమాఫీ, ప్రతి నియోజకవర్గానికి 6500 ఇందిరమ్మ ఇండ్లు, 9 లక్షల మందికి రేషన్ కార్డులు, 53 లక్షల కుటుంబాలకు ఉచిత విద్యుత్, 43 లక్షల మందికి చేయూత పెన్షన్లు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనకు నిదర్శనం అన్నారు. రాష్ట్రంలో పదేళ్లు ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్ ఎనిమిది లక్షల కోట్ల అప్పుచేసి తెలంగాణ రాష్ట్రాన్ని అప్పులకు కుప్పగా మార్చాలని దుయ్యబట్టారు. ప్రతిపక్ష నాయకుడిగా వెయ్యి రోజులు అసెంబ్లీకి రాకుండా ఫామ్ హౌస్ కేసీఆర్ పరిమితమయ్యాడని ఎద్దేవా చేశారు. ప్రతిపక్ష పాత్ర పోషించలేక టిఆర్ఎస్ పార్టీ చేతికిబడిందని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధిని చూసి బిఆర్ఎస్ పార్టీ నాయకులు కళ్ళల్లో నిప్పులు పోసుకుంటున్నారని పేర్కొన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసినా సంక్షేమం ఆగదని, వెయ్యి రోజులు కాదు, తెలంగాణ రాష్ట్రంలో పదివేల రోజులు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందని స్పష్టం చేశారు. 1000 రోజుల సంక్షేమ పాలన సంబరాలకు విచ్చేసిన కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆరు మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,మార్కెట్ కమిటీ చైర్మన్ లు,సింగిల్ విండో చైర్మన్ లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,మహిళా కాంగ్రెస్,యువజన కాంగ్రెస్, ఎన్ఎస్యూఐ నాయకులు,కార్యకర్తలు,ప్రజలు మహిళలు పాల్గొన్నారు.

# ప్రతిపక్ష నేత కేసీఆర్ వెంటనే రాజీనామా చేయాలి

## – ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ డిమాండ్

- వేములవాడలో కాంగ్రెస్ భారీ నిరసన ర్యాలీ: 500 మీటర్ల ఫ్లెక్సీతో బీఆర్ఎస్ వైఫల్యాల ఎండగట్టిన నేత
- అసెంబ్లీకి రాని కేసీఆర్ దేశంలోనే ఫెయిల్ అయిన ప్రతిపక్ష నేత: ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ధ్వజం
- బీఆర్ఎస్ ది ఫామ్ హౌస్ పాలన.. కాంగ్రెస్‌ది ప్రజా పాలన: వేములవాడలో గులాబీ పార్టీపై తీవ్ర విమర్శలు

**వేములవాడ,సెప్టెంబర్,03:ప్రజాజ్యోతి.**

వేములవాడ నియోజకవర్గ కేంద్రంలో ప్రతిపక్ష నేత కేసీఆర్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని, గత బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలు మరియు ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ సుమారు 500 మీటర్ల మేర ఫ్లెక్సీలను ప్రదర్శిస్తూ నిరసన తెలిపారు.కల్వకుంట్ల కుటుంబం గత పది సంవత్సరాల పాలనలో రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టి తీవ్రంగా దోచుకుందని, రాష్ట్ర ప్రజలకు ఆ కుటుంబం ఎంతగానో బాకీ ఉందని ఈ సందర్భంగా విమర్శించారు. బీఆర్ఎస్ పాలన ఫెయిల్ అయినట్లు స్వయంగా కేసీఆర్ కూతురు కవిత చెప్పిన విషయాన్ని గుర్తుచేస్తూ, బీఆర్ఎస్ ది ఫామ్ హౌస్ పాలన అయితే తమది ప్రజా పాలన అని స్పష్టం చేశారు. అసెంబ్లీకి రాకుండా ప్రజా సమస్యలపై మాట్లాడటంలో పూర్తిగా విఫలమైన కేసీఆర్ దేశంలోనే ఫెయిల్ అయిన ప్రతిపక్ష నేతగా మిగిలిపోయారని, ఆయన వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమం, అభివృద్ధి మరియు సీఎంకు వస్తున్న ప్రజా ఆదరణను చూసి ఓర్వలేక బావ బామ్మర్దులు భయపడుతున్నారని, బీఆర్ఎస్ నాయకులు ఈ అభివృద్ధిని చూసి తట్టుకోలేకపోతున్నారని విమర్శించారు.





# అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

## - దసరాలోపు మెయిన్ రోడ్డు పనులు పూర్తి చేస్తాం:

## - మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య

**పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్ 3 ప్రజా జ్యోతి:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు సహకారంతో పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య అన్నారు. గురువారం పెద్దపల్లి పట్టణంలోని మెయిన్ రోడ్డు, 12వ వార్డులో కొనసాగుతున్న అభివృద్ధి పనులతో పాటు కూనారం రోడ్డులోని ఎస్సీ స్మశానవాటికను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఎమ్మెల్యే విజయరమణారావు సహకారంతో పట్టణంలోని అన్ని వార్డుల్లో సీసీ రోడ్లు, సీసీ డ్రైనేజీల నిర్మాణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. పెద్దపల్లి పట్టణానికి ముఖద్వారంగా ఉన్న జెండా నుంచి పెద్ద మసీదు వరకు చేపడుతున్న మెయిన్ రోడ్డు పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని, దసరాలోపు పనులను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.మెయిన్ రోడ్డు అభివృద్ధికి వ్యాపారులు స్వచ్ఛందంగా ముందుకు రావడం అభినందనీయమని, వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.అనంతరం కూనారం రోడ్డులోని ఎస్సీ స్మశానవాటికను పరిశీలించారు. కూనారం వెళ్లే బీటీ రోడ్డు ఎత్తుగా ఉండటంతో స్మశానవాటిక లోతట్టు ప్రాంతంగా మారి వర్షపు నీరు నిలిచిపోతున్నట్లు తెలిపారు. దీంతో అంత్యక్రియలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. ఈ సమస్యను త్వరలోనే ఎమ్మెల్యే విజయరమణారావు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, కౌన్సిలర్లు ఈర్ల స్వరూప, దొడ్డుపల్లి జగదీష్, మంథని నర్సింగ్, అక్కేపల్లి సుజాత క్రాంతి, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వాణీనికేతన్ హైస్కూల్లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**ఇల్లంతకుంట సెప్టెంబర్3(ప్రజా జ్యోతి)**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలోని వాణినికేతన్ హై స్కూల్లో గురువారం రోజు కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాల ఆవరణలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో గోపికలుగా ముస్తాబయి వచ్చిన బాలికలు, చిన్ని కృష్ణులుగా వేషధారణంలో వచ్చిన బాలురు ప్రత్యేక ఆకర్షణ గా నిలిచారు. ఉత్తుకొట్టే కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ తూముకుంట శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ శ్రీకృష్ణుడు బోధించిన సత్యం, ధర్మం, స్నేహం, ప్రేమల గురించి విద్యార్థులు తెలుసుకోవాలన్నారు. భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలనే లక్ష్యంతో కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. పండుగలు కేవలం ఆనందానికి మాత్రమే కాకుండా ఐక్యతను పెంచుతాయని అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ తూముకుంట శ్రీనిధి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, రాజు, సంతోష్, తిరుపతి, రాజు, సుమంగళి, శోభ, మహాలక్ష్మి, సునంద, మౌనిక, కళ్యాణి, షమీమా, రేణుక, జలజ, శాంత, పద్మ, రేణుక, సునీత, స్వాతి, ఉష, లావణ్య లతోపాటు విద్యార్థులు పాల్గొన్నారు.



## మిడ్ మానేరు నుండి నీటిని విడుదల చేయాలని రైతుల రాస్తారోకో

**ఇల్లంతకుంట సెప్టెంబర్3(ప్రజా జ్యోతి)**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల పరిధిలోగల మిడ్ మానేరు జలాశయం నుండి కుడి కాలువ ద్వారా సాగునీటి కోసం నీటిని వదలాలని డిమాండ్ చేస్తూ గురువారం రోజు ఇల్లంతకుంట –కరీంనగర్ వెళ్లే రహదారిలోని వంతడ్పుల బ్రీడ్జీ పై రోడ్డు పై రైతులు బైటాయించి రాస్తారోకో చేశారు. ప్రభుత్వానికి రైతులపై చిత్తశుద్ధి వుంటే వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ చొరవ చూపి సాగునీరాందేలా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో వల్లంపట్ల, వంతడుపుల, కిష్టారావుపల్లే, గాలిపల్లి, తో పాటు పలు గ్రామాల రైతులున్నారు.



## చీర్లవంచ పీహెచ్‌సీని సందర్శించిన డీఎంహెచ్ఓ డాక్టర్ ఏంజెలా ఆల్ఫ్రెడ్

**రాజన్న సిరిసిల్ల సెప్టెంబర్ 3 (ప్రజాజ్యోతి)**



వేములవాడ మండలం చీర్లవంచ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఏంజెలా ఆల్ఫ్రెడ్ అందరు ప్రోగ్రామ్ అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీలో అమలవుతున్న వివిధ జాతీయ ఆరోగ్య కార్యక్రమాల పురోగతిని సమీక్షించారు.ముఖ్యంగా అసాంక్రమిక వ్యాధుల నియంత్రణలో భాగంగా మధుమేహం, రక్తపోటు, క్యాన్సర్ తదితర వ్యాధులకు నిర్వహిస్తున్న స్క్రీనింగ్, ముందస్తు గుర్తింపు, చికిత్స ఫాలోఅప్ వివరాలను పరిశీలించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఎన్ సి డి స్క్రీనింగ్ జరిగేలా చర్యలు తీసుకోవాలని వైద్య సిబ్బందికి సూచించారు. అదేవిధంగా ప్రస్తుత కాలానుగుణ వ్యాధులు అయిన డెంగ్యూ, మలేరియా, వైరల్ ఫీవర్స్ తదితర వ్యాధులపై ప్రత్యేక దృష్టి సారించి, ముందస్తు నివారణ చర్యలు చేపట్టాలని, ప్రజలకు అవగాహన కల్పించాలని డీఎంహెచ్ఓ సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను లక్ష్యాల మేరకు సమర్థవంతంగా అమలు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో కార్యక్రమాల అమలును నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ నాగేందర్ బాబు, ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ సంపత్ కుమార్,వైద్యాధికారి డాక్టర్ శరణ్య తదితరులు పాల్గొన్నారు.

# చెరువులు, రిజర్వాయర్ల సంరక్షణ, అభివృద్ధికి చర్యలు

### - అటవీ శాఖ, రెవెన్యూ, నీటి పారుదల, మత్స్య శాఖతో కలిసి కార్యాచరణ

### - జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

### - చెరువులు (వెట్‌ల్యాండ్స్) పై వివిధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి సెప్టెంబర్ -03(ప్రజాజ్యోతి)**

జిల్లాలో గుర్తించిన చెరువులు (వెట్‌ల్యాండ్స్) సంరక్షణ, అభివృద్ధికి చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. చెరువులు (వెట్‌ల్యాండ్స్) సంరక్షణ, అభివృద్ధిపై అటవీ శాఖ, రెవెన్యూ, నీటి పారుదల, మత్స్య, వ్యవసాయ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ సంబంధిత అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో గురువారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, జిల్లా అటవీ శాఖ అధికారి సత్యనారాయణ, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూచెరువులు(వెట్‌ల్యాండ్స్) నీరు నిల్వ ఉండే భూములు ప్రకృతి సమతుల్యతకు కీలకమని, ఇవి భూగర్భ జలాల పెరుగుదలకు, పర్యావరణ పరిరక్షణకు ఎంతో దోహదపడతాయని తెలిపారు. జిల్లాలో మొత్తం 164 చెరువులు గుర్తించామని వెల్లడించారు. ఆయా చెరువుల హద్దులు, పూర్తి విస్తీర్ణం, ఎఫ్ టీ ఎల్ ను రెవెన్యూ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, అటవీ శాఖ, నీటి పారుదల ఇతర శాఖల సమన్వయంతో సర్వే, మ్యాపింగ్, ఆన్లైన్లో నమోదు ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. వాటి అభివృద్ధి కోసం అటవీ శాఖకు ప్రతిపాదనలు పంపించాలని ఆదేశించారు.ఆయా జల వనరుల అభివృద్ధి, మరమ్మత్తు పనులను అటవీ శాఖ ఆధ్వర్యంలో చేస్తారని పేర్కొన్నారు. దీంతో వలస, స్థానిక పక్షులు, జంతువులకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. అలాగే పర్యాటక రంగం అభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు. భవిష్యత్తు లో చెరువులు కబ్జా నుంచి రక్షించవచ్చని స్పష్టం చేశారు. మొక్కల, చేపల పెంపకం, పర్యాటక అభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు.




**భూముల రీ సర్వేలో భాగస్వాములు కావాలి**

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన భూముల రీ సర్వేలో ఆయా శాఖల అధికారులు భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. రెవెన్యూ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా సర్వే కొనసాగుతుందని తెలిపారు. అటవీ శాఖ, నీటి పారుదల శాఖ, ఇతర ప్రభుత్వ శాఖల అధికారులు తమ శాఖలకు చెందిన భూముల వివరాలు సర్వే అధికారులకు ఇవ్వాలని, సర్వేలో పాల్గొనాలని ఆదేశించారు. దీంతో ఆయా శాఖల భూముల వివరాలు పక్కాగా నమోదు అవుతాయని వెల్లడించారు. వ్యవసాయ శాఖ అధికారులు ప్రస్తుతం సర్వే కొనసాగుతున్న గ్రామాల్లో రైతులు పాల్గొనేలా సమాచారం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు.సమావేశంలో ఆర్డీఓలు శ్రీధర్ బాబు, కే ఎస్ బీ కుమారి, డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, జిల్లా మత్స్య శాఖ అధికారి సౌజన్య, నీటి పారుదల శాఖ అధికారి ప్రశాంత్ కుమార్ ఆయా శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో శ్రీకృష్ణాష్టమి వేడుకలు

**కరీంనగర్ టౌన్,సెప్టెంబర్ 3(ప్రజాజ్యోతి )**

కరీంనగర్ భగత్‌నగర్‌లోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్, వావిలాల పల్లిలోని అల్ఫోర్స్ టైనీ టాట్స్, మంకమ్మతోటలోని అల్ఫోర్స్ ప్లానెట్ కిడ్స్‌లో ముందస్తు శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా హాజరైన అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. శ్రీకృష్ణుని భక్తిశ్రద్ధలతో కొలవడం ద్వారా ఆధ్యాత్మిక చింతన, సుఖసంతోషాలు పెంపొందుతాయని అన్నారు. దేశవ్యాప్తంగా జన్మాష్టమి వేడుకలను ప్రజలు ఉత్సాహంగా నిర్వహిస్తారని తెలిపారు.వేడుకల్లో భాగంగా బాలకృష్ణుని వేషధారణ పోటీలు, భక్తి సంగీతం, ఉట్టికొట్టే కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు ప్రదర్శించిన శ్రీకృష్ణ మహాత్మ్యం, శ్రీకృష్ణ లీలలపై నృత్య ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. బాలకృష్ణునికి ప్రీతిపాత్రమైన వెన్న, పాలమీగడ, పెరుగు తదితర నైవేద్యాలను సమర్పించారు.ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

**ధర్మారం, సెప్టెంబరు 3(ప్రజా జ్యోతి)**

:మండలంలోని ఖిలావనపర్తిలో885,రచ్చపల్లిలో612 గ్రామలలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని గురువారం ఆయా గ్రామాల సర్పంచ్ ల ఆధ్వర్యంలో పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ లు మోతే కనకయ్య,సూర.రజిత- వెంకటేశం మాట్లాడుతూ.... అర్హులైన ప్రతి కుటుంబానికి స్మార్ట్ రేషన్ కార్డు చేరేలా సిబ్బంది ద్వారా పంపిణీ చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లు మోతె కావ్యవెంకటస్వామి, బైరి సురేష్,పంచాయతీ కార్యదర్శి ప్రకాష్ ,వార్డు సభ్యులు రేగుల హరీష్,సాగంటి కుమార్, తాళ్లపెల్లి భాస్కర్,జెంగిలి లక్ష్మణ్,పాలగాని అనితరాజమల్లు,జెంగిలి గట్టుస్వామి,జీపీ ఓ.పావని, డాక్టర్ రాజు,ఏఎన్ఎం స్వప్న,ఆలయ కమిటీ చైర్మన్ సంతోష్,ఫీల్డ్ అసిస్టెంట్ కాశిపాక రాజయ్య,నాయకులు తొట్ల అనిల్, రాజంపేట రవి, బొబ్బిలి రాకేష్,కొత్తూరి రాజయ్య,మద్దునాల రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.



# ముగిసిన మండల స్థాయి పాఠశాల క్రీడా పోటీలు

**ధర్మారం,సెప్టెంబరు 3 (ప్రజా జ్యోతి):**

ధర్మారం మండల స్థాయి పాఠశాల క్రీడా పోటీలు గురువారం నంది మేడారం గ్రామంలోని సాంఘిక బాలికల గురుకుల పాఠశాలలో ఘనంగా ముగిశాయి.బాలికలకు కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ విభాగాల్లో మండల స్థాయి ఎంపిక పోటీలు నిర్వహించారు.ముగింపు కార్యక్రమానికి ధర్మారం మండల విద్యా వనరుల అధికారి (ఎంఈఓ), పాఠశాల క్రీడల చైర్మన్ పి. ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.పెద్దపల్లి జిల్లా పాఠశాల క్రీడల కార్యదర్శి కె.లక్ష్మణ్,నంది మేడారం సర్పంచ్ వీరపాల్, పాఠశాల ప్రిన్సిపాల్ విజయ,వార్డు సభ్యులు శ్రీనివాస్ పాల్గొన్నారు.మండల స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను పెద్దపల్లి జోనల్ స్థాయి పాఠశాల క్రీడా పోటీలకు ఎంపిక చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఈ సందర్భంగా అతిథులు ఆకాంక్షించారు.కార్యక్రమంలో ధర్మారం ఎస్‌జీఎఫ్ పాఠశాల క్రీడల కార్యదర్శి తుమ్మల సౌజన్యతో పాటు వ్యాయామ ఉపాధ్యాయులు ఎన్. శ్రీనివాస్, గౌతం, టి. కుమార్, బి. కొమురయ్య, స్రవంతి, భాగ్యలక్ష్మి, నర్మద, పుష్పలత, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.




# భార్య మరణాన్ని తట్టుకోలేక వృద్ధుడి ఆత్మహత్య

**కోనరావుపేట, ఆగస్టు .03(ప్రజాజ్యోతి)**

కోనరావుపేట మండలం రామన్నపేట గ్రామానికి చెందిన నేతల రాజయ్య (70) ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఆరు నెలల క్రితం ఆయన భార్య మృతి చెందడంతో అప్పటి నుంచి రాజయ్య తీవ్ర మనోవేదనకు గురైనట్లు కుటుంబీకులు తెలిపారు. గురువారం తెల్లవారుజామున గ్రామ శివారులోని చెట్టుకు ఉరేసుకుని రాజయ్య మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరిస్తున్నారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



# పేద ముస్లిం మహిళలకు ఉచిత కుట్టుమిషన్ల పంపిణీ

**కరీంనగర్ టౌన్, సెప్టెంబర్ 3(ప్రజాజ్యోతి)**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మహిళా సాధికారతలో భాగంగా నేడు కరీంనగర్ లో నిరుపేద ముస్లిం మైనారిటీ మహిళలకు ఉచిత కుట్టుమిషన్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వైద్యుల అంజన్ కుమార్ గారు మాట్లాడుతూ మహిళలకు స్వయం ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఈ వృత్తి ద్వారా మహిళలు స్వయం ఉపాధితో ఆర్థిక అభివృద్ధి సాధించాలని మహిళల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ పథకాలు ప్రవేశపెట్ట నుందని నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్, మాజీ సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మాజీ వక్ఫ్ బోర్డు చైర్మన్ సయ్యద్ ఎస్.ఏ. మొహ్సిన్, నగర కాంగ్రెస్ మైనారిటీ సెల్ అధ్యక్షులు అహ్మద్ అలీ, మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ షమీ, 64 డివిజన్ కార్పొరేటర్ పడాల అజయ్ గౌడ్, నాయకులు, సయ్యద్ హబీబుద్దీన్, మహమ్మద్ అర్షద్ అలీ, షాబాజ్, మహమ్మద్ ఇమ్రాన్, ఇమ్రాన్ ఘనీ, మాజిద్, షానవాజ్ తదితరులు పాల్గొన్నారు.



# సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ప్రారంభించిన

## – రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**వేములవాడసెప్టెంబర్,03:ప్రజాజ్యోతి.**

వేములవాడ పట్టణంలోని మార్కెట్ యార్డులో నూతనంగా ఏర్పాటు చేసిన సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ గురువారం రిబ్బన్ కట్ చేసి కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వ సేవలు సులభంగా, మెరుగ్గా అందేలా అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. వేములవాడ నియోజకవర్గంలో ప్రభుత్వ కార్యాలయాలకు అవసరమైన సౌకర్యాలను కల్పించేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు..





# దుమాల పాఠశాలలో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు...

**ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్3( ప్రజా జ్యోతి)**

ఎల్లారెడ్డిపేట మండలంలోని దుమల ప్రాథమిక పాఠశాలలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు జరిగాయి కృష్ణుని వేషాలతో గోపికలు తో విద్యార్థులను పాఠశాల వాతావరణంలో పాటలు నృత్యాలు గోపికల ఆటపాటలతో పాఠశాలలో ఆనంద ఉత్సవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బావికాడి రామ చంద్రం ఉపాధ్యాయులుబృందం అరుణ ,ఎస్.కె మౌలానా, సతీష్, ఆంజనేయులు ,సుస్మిత స్వప్న ,విమల పాఠశాల విద్యార్థిని విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.






# ఐపీపీబీ ఇంటర్న్‌షిప్ సర్టిఫికెట్ల పంపిణీ

**పెద్దపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 3 ప్రజా జ్యోతి:**

పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో ఇండియన్ పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ (ఐపీపీబీ) ఆధ్వర్యంలో ఇంటర్న్‌షిప్ పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమం గురువారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ ఐపీపీబీ మేనేజర్ రాజేష్, కళాశాల కరస్పాండెంట్ అల్లెంకి శ్రీనివాస్, ఐపీపీబీ మేనేజర్ శ్రీనివాస్, పోస్ట్ ఉమెన్ అనూష పాల్గొని విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఇంటర్న్‌షిప్ ద్వారా విద్యార్థులు పొందిన జ్ఞానం, అనుభవాన్ని భవిష్యత్తులో తమ కెరీర్ అభివృద్ధికి ఉపయోగించుకోవాలని సూచించారు. విద్యార్థులకు విద్యతో పాటు ప్రాక్టికల్ అనుభవం ఎంతో అవసరమని పేర్కొన్నారు.గాయత్రి విద్యాసంస్థల అధినేత శ్రీనివాస్ మాట్లాడుతూ.. విద్యార్థుల నైపుణ్యాలను పెంపొందించేందుకు ఇటువంటి ఇంటర్న్‌షిప్ కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు ఇటువంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఐపీపీబీ బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# బొప్పాపూర్ బీసీ కాలనీ పాఠశాలలో ఉచిత దుస్తుల పంపిణీ

**ఎల్లారెడ్డిపేట ఆగస్టు 3(ప్రజా జ్యోతి)**

ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల బొప్పాపూర్ బీసీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో గురువారం రోజు స్థానిక సర్పంచ్ ఇల్లెందుల గీతాంజలి శ్రీనివాస్ రెడ్డి మండల విద్యాధికారి జి కృష్ణ హరి ప్రధానోపాధ్యాయురాలు పద్మజ పాఠశాల విద్యార్థి విద్యార్థులకు దుస్తులను పంపిణీ చేశారు ఈ సందర్భంగా తల్లిదండ్రులను ప్రభుత్వ సౌకర్యాలను వినియోగించుకోవాలని కోరారు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# రాగినేడులో ఫామ్ పాండ్ పనులు ప్రారంభం

## - వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంచుకోవాలి: సర్పంచ్ సోమకుమార్

**పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్ 3 ప్రజా జ్యోతి;**

రైతుల సంక్షేమం, భూగర్భ జలాల పెంపే లక్ష్యంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ఫామ్ పాండ్ (వ్యవసాయ నీటి కుంట) నిర్మాణ పనులను చేపడుతున్నట్లు రాగినేడు గ్రామ సర్పంచ్ సోమకుమార్ తెలిపారు. పెద్దపల్లి మండలం రాగినేడు గ్రామ పంచాయతీ పరిధిలో గురువారం మంజూరైన ఫామ్ పాండ్ నిర్మాణ పనులను సర్పంచ్ సోమకుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి కొబ్బరికాయ కొట్టి పనులకు శ్రీకారం చుట్టారు. అనంతరం స్వయంగా పార పట్టి మట్టి తవ్వడంతో పాటు ఉపాధి హామీ కూలీలతో కలిసి కొద్దిసేపు శ్రమదానం చేసి వారిని ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ వర్షపు నీరు వృథాగా పోకుండా పొలాల్లోనే నిల్వ చేసుకోవడం ద్వారా భూగర్భ జలాలను గణనీయంగా పెంచుకోవచ్చని తెలిపారు. ఫామ్ పాండ్‌ల వల్ల సమీపంలోని బోరుబావుల్లో నీటి ఊట పెరగడంతో పాటు కరవు, వర్షాభావ పరిస్థితుల్లో పంటలను కాపాడుకునేందుకు అత్యవసర సాగునీటిని అందుబాటులో ఉంచుకోవచ్చని వివరించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా అందుబాటులో ఉన్న ఫామ్ పాండ్ సదుపాయాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి సంతోష్‌రెడ్డి, ఉపసర్పంచ్ సోనీ విజయ్, ఫీల్డ్ అసిస్టెంట్, పంచాయతీ పాలకవర్గ సభ్యులు, ఉపాధి హామీ కూలీలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# మా పట్టా భూమిలో డ్రైనేజీ పనులేంటి?

## - నోటీసులు లేకుండానే పనులు చేపట్టారంటూ..

## - కలెక్టర్‌కు బాధితుల ఫిర్యాదు

**పెద్దపల్లి ప్రతినిధి, సెప్టెంబర్3 ప్రజా జ్యోతి:**

తమ పట్టా భూమిలో ఎలాంటి ముందస్తు సమాచారం, నోటీసులు ఇవ్వకుండానే మున్సిపల్ అధికారులు డ్రైనేజీ నిర్మాణ పనులు చేపట్టారని ఆరోపిస్తూ బాధితులు నీలారపు సతీష్, నీలారపు మురళి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు గురువారం జిల్లా కలెక్టర్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని చందపల్లి గ్రామంలో సర్వే నంబర్లు 1110/1, 1110/2లో తమ కుటుంబానికి పట్టా వ్యవసాయ భూమి ఉందని తెలిపారు. తమకు ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా, చట్టబద్ధమైన నోటీసులు జారీ చేయకుండానే మున్సిపల్ అధికారులు తమ భూమిలో డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంభించారని ఆరోపించారు. “మా పట్టా భూమిలో మా అనుమతి లేకుండా డ్రైనేజీ పనులు ఎలా చేపడతారు?” అంటూ వారు ప్రశ్నించారు. భూమిని స్వాధీనం చేసుకునే విషయంలో ఎలాంటి చట్టపరమైన ప్రక్రియ చేపట్టలేదని, నష్టపరిహారం కూడా చెల్లించలేదని పేర్కొన్నారు. డ్రైనేజీ నిర్మాణం వల్ల వ్యవసాయ పనులకు తీవ్ర ఆటంకం ఏర్పడుతోందని, భూమి వినియోగంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తమ భూమిలో చేపట్టిన డ్రైనేజీ పనులపై సమగ్ర విచారణ జరిపి, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలని వారు కలెక్టర్‌ను కోరారు. తమ పట్టా భూమి హక్కులను పరిరక్షించడంతో పాటు, జరిగిన నష్టంపై న్యాయమైన పరిష్కారం చూపాలని నీలారపు సతీష్, నీలారపు మురళి విజ్ఞప్తి చేశారు.




# గుడాటిపల్లి గ్రామంలో రేషన్ కార్డుల పంపిణీ

**శంకరపట్నం:సెప్టెంబర్3 (ప్రజా జ్యోతి)**

కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలోగుడాటిపల్లి గ్రామంలో నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పురం అనూష చేతుల మీదుగా రేషన్ కార్డులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సుభాష్ రెడ్డి, జీపీఓ సార్, రేషన్ కార్డు లబ్ధిదారులు బోడ గీత, తిరుపతిరెడ్డి, సింగిరెడ్డి మంగ, రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు రేషన్ కార్డులు అందుకోవడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.



# శంకరపట్నంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బీఆర్ఎస్ నాయకుల ధర్నా

**శంకరపట్నం:సెప్టెంబర్ 3 (ప్రజా జ్యోతి)**

కరీంనగర్ జిల్లా శంకరపట్నం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన 100 రోజుల హామీలు అమలు చేయలేదని, ప్రజలను మోసం చేసిందని ఆరోపిస్తూ శంకరపట్నం మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు ధర్నా చేపట్టారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద బీఆర్ఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో ప్లకార్డులు ప్రదర్శిస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

**ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.**

కాంగ్రెస్ పార్టీ 100 రోజుల్లో 6 గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పి ప్రజలను నమ్మించి ఓట్లు దండుకుంది. అధికారంలోకి వచ్చి1000 రోజులు కావస్తున్నా ఒక్క హామీ కూడా పూర్తిగా అమలు కాలేదు. మహాలక్ష్మి పథకం మహిళలకు రూ.2500 ఇస్తామన్నారు ఇవ్వలేదు రైతు భరోసా: రూ.15,000 ఇస్తామన్నారు ఇప్పటికీ బకాయియువ వికాసం: నిరుద్యోగ భృతి రూ.4000 అన్నారు ఒక్కరికీ రాలేదు 4. గృహజ్యోతి: 200 యూనిట్ల ఉచిత కరెంటు సరిగా రావడం లేదు అని ఆరోపించారు. రైతుబంధు, కళ్యాణ లక్ష్మి, దళితబంధు వంటి కేసీఆర్ పథకాలు ఆపేశారు. ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే హామీలు అమలు చేయకపోతే మండల వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తాంఅని హెచ్చరించారు. ధర్నాలో పాల్గొన్న నాయకులుశంకరపట్నం మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు గంట మైపాల్- మాజీ జెడ్పీటీసీలింగంపల్లి శ్రీనివాస్ రెడ్డి -సర్పంచులు యువజన విభాగం నాయకులు- కార్యకర్తలు తదితరులు



# దివ్యాంగ పిల్లలకు ఎక్స్‌పోజర్ టూర్ విజయవంతం

**తిమ్మాపూర్, సెప్టెంబర్ 3 (ప్రజాజ్యోతి):-**

కరీంనగర్ జిల్లాకు చెందిన దివ్యాంగ పిల్లల కోసం నిర్వహించిన ఎక్స్‌పోజర్ టూర్ విజయవంతంగా ముగిసిందని జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన దివ్యాంగ పిల్లలు హైదరాబాద్‌లోని బిర్లా ప్లానిటోరియం ఎన్‌టీఆర్ గార్డెన్స్ సందర్శించి అక్కడి విశేషాలను ఆసక్తిగా తిలకించారు. ఈ ఎక్స్‌పోజర్ టూర్ ద్వారా దివ్యాంగ పిల్లలకు విజ్ఞానం వినోదంతో పాటు కొత్త విషయాలను ప్రత్యక్షంగా తెలుసుకునే అవకాశం లభించింది పిల్లలు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండలం నుండి ఏడుగురు దివ్యాంగ పిల్లలు పాల్గొన్నారని తిమ్మాపూర్ మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ తెలిపారు. దివ్యాంగ పిల్లల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడం వారికి సమాజంలోని వివిధ అంశాలపై అవగాహన కల్పించడం కోసం ఇటువంటి ఎక్స్‌పోజర్ టూర్లు ఎంతోఉపయోగకరంగా ఉంటాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐఇఆర్పి రాపర్తి గణేష్, స్పెషల్ ఎడ్యుకేటర్లు సుజాత, రమేశ్వర్, దివ్యాంగ పిల్లలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేసిన బిజెపి మండలశాఖ

**తిమ్మాపూర్, సెప్టెంబర్ 3 (ప్రజాజ్యోతి) :-**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల బిజెపిశాఖ అలాగే ఎస్సీమోర్చా ఆధ్వర్యంలో గురువారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు రెండు రోజులక్రితం రాష్ట్ర పార్టీ కార్యాలయం పైన అలాగే నల్లగొండ అధ్యక్షుడిని పరామర్శించడానికి వెళుతున్నటువంటి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు నిర్బంధించి అక్రమ అరెస్ట్ చేసినందుకుగాను కాంగ్రెస్ గుండాలు పార్టీ పై ఒక ఆధ్యాత్మిక కవి గొప్ప మహనీయుని పైన కూడా నల్లరంగు చల్లిన కాంగ్రెస్ గుండాలను వెంటనే అరెస్టు చేయాలని తిమ్మాపూర్ స్టేజి వద్ద రేవంత్ రెడ్డి బొమ్మ అలాగే రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమం దళిత మోర్చా ఆధ్వర్యంలో జరిగింది ఇందులో పాల్గొన్నవారు ముఖ్య అతిథిగా వచ్చినటువంటి ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర మండల అధ్యక్షులు చింతం శ్రీనివాస్ దళిత మోర్చా అధ్యక్షులు ఎలుకపల్లి స్వామి జిల్లా కార్యవర్గ సభ్యులు సంపత్ కుమార్ బూట్ల శ్రీనివాస్ కిసాన్సన్ మోర్చా ఉపాధ్యక్షులు బోనాల మోహన్,తిరుపతిరెడ్డి, అరున్, జాడి రాజు, ప్రదీప్ రెడ్డి,మహేందర్ రెడ్డి,అజయ్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీకృష్ణునిగీతోపదేశంమానవాళికి జీవనవేదం వికుర్తి లక్ష్మీనారాయణ ప్రధానోపాధ్యాయుడు

**వేములవాడ,సెప్టెంబర్,02:ప్రజాజ్యోతి.**



శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా ముందస్తుగా ప్రాథమిక పాఠశాల న్యూ అర్బన్ కాలనీ వేములవాడలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులచే గోపికలు, కృష్ణుడు వేషధారణతో అందర్నీ ఆకట్టుకోవడం జరిగింది. తదుపరి ఉట్టికొట్టే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు వికుర్తి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ" హిందూ పురాణాలలో విష్ణుమూర్తి ఎనిమిదవ అవతారమైన శ్రీకృష్ణుని విశిష్టత, ఆయన తత్వం మరియు జీవిత పాఠాలు అత్యంత ప్రాధాన్యత కలిగినవని, సమాజ మార్గదర్శకత్వం కోసం ఆయన అందించిన సందేశాలు మానవాళికి ఎల్లప్పుడూ ఆదర్శనీయమైనవని, కురుక్షేత్ర రణరంగంలో అర్జునునికి కర్తవ్యాన్ని బోధిస్తూ, అధర్మాన్ని అణచి ధర్మాన్ని నిలబెట్టడానికి శ్రీకృష్ణుడు చేసిన గీతోపదేశం మానవాళికి జీవన వేదమని, రాధాకృష్ణుల తత్వం ద్వారా ఎలాంటి ఆశలు లేని నిస్వార్థమైన ప్రేమను ఆయన లోకానికి చాటారని, వర్గబేధాలు, కులమత బేధాలు లేకుండా సుధాముడు వంటి పేద స్నేహితుడిని గుండెలకు హత్తుకుని సమానత్వాన్ని బోధించారని, పుట్టుకతోనే కంసుని చెరసాలలో కష్టాలు మొదలైనా, జీవితాంతం ఎన్నో సవాళ్లు ఎదురైనా ఎప్పుడు చిరునవ్వుతో, ప్రశాంతతతో సమస్యలను ఎదుర్కోవడం కృష్ణుని ప్రత్యేకత" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దుర్శేటి లక్ష్మీనారాయణ, కంకెల్కార్ మోహన్, అంగన్వాడి ఉపాధ్యాయురాలు లిక్కిడి మంజుల, పులి శారద మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# హౌసింగ్ పీడీపై చర్యలు తీసుకోవాలని డిమాండ్..

## - కౌన్సిలర్ బూర బాల మల్లు.

**సిరిసిల్ల టౌన్ సెప్టెంబర్ 03 ప్రజాజ్యోతి న్యూస్:**




సిరిసిల్ల జిల్లా కేంద్రంలో మున్సిపల్ పరిధిలోని 1వ వార్డులో ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మొదటి కౌన్సిలర్ బూర బాల మల్లు తీవ్ర ఆరోపణలు చేశారు. గురువారం రాజన్న ప్రెస్ క్లబ్ లో సిరిసిల్ల మున్సిపల్ మొదటి కౌన్సిలర్ మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. కౌన్సిలర్ బూర బాల మల్లు మాటాడుతూ సిరిసిల్ల సాయి మణికంఠ ఫంక్షన్ హాల్ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్, మున్సిపల్ కమిషనర్, ఇతర అధికారులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి మొదటి వార్డ్ కౌన్సిలర్ దూర బాలమల్లు కూడా ఆహ్వానించారు. హౌసింగ్ పీడీ వెంకట మాధవ రావు ఆహ్వానం మేరకే కౌన్సిలర్ హాజరయ్యానని తెలిపారు. వార్డు పరిధిలో కార్యక్రమం నిర్వహించినప్పుడు స్థానిక కౌన్సిలర్ కు సముచిత స్థానం కల్పించకపోవడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. అధికార కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ అయిన నాకు ప్రోటోకాల్ పాటించకపోవడంపై తీవ్ర అవమానం చేసినట్టు వారు పేర్కొన్నారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కార్యక్రమానికి హాజరు కావడంతో హౌసింగ్ పీడీ నన్ను చేరిలో నుంచి లేవమన్నాడని వీడి హౌసింగ్ పీడీ పై తీవ్రంగా మండిపడ్డారు. స్థానం కల్పించకపోతే ఎందుకు కార్యక్రమాలకు ఆ అధికారి ఎందుకు ఆహ్వానించాడని తీవ్ర స్థాయిలో మండిపడ్డాడు. నేను దాదాపు 2,300 ఓట్లతో గెలిచిన ప్రజా ప్రతినిధిని అని వెల్లడించారు. అధికారి నన్ను సామాన్య పౌరుడి కంటే హీనంగా చూడడం, విడ్డూరం అన్నారు. ఈ ఘటన పై జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి, నా పట్ల దురుసుగా ప్రవర్తించిన హౌసింగ్ పీడీ వెంకట మాధవరావుపై కఠిన చర్యలు తీసుకుని, ఆయనను సస్పెండ్ చేయాలని కౌన్సిలర్ బాల మల్లు డిమాండ్ చేశారు.

# పత్తిపాకలో ఘనంగా ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు

**ధర్మారం,సెప్టెంబరు3(ప్రజా జ్యోతి):**



ధర్మారం మండలం పత్తిపాక గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం1లో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ మందల శ్రావణి హాజరై చిన్నారులతో కలిసి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ చిన్నారులు శ్రీకృష్ణుడు, రాధ వేషధారణలో ముస్తాబై అందరినీ ఆకట్టుకున్నారు. చిన్నారుల ఆటపాటలతో అంగన్‌వాడీ కేంద్రంలో పండుగ వాతావరణం నెలకొంది. శ్రీకృష్ణుడి బాల్యలీలలను గుర్తు చేసుకుంటూ వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ వరలక్ష్మి,చిన్నారుల తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

ప్రజాజ్యోతి

శుక్రవారం 04 సెప్టెంబర్ 2026

# వర్షాకాలంలో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి

## - సీజనల్ వ్యాధుల నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలి

## - కరీంనగర్ నగర మేయర్ కొలగాని శ్రీనివాస్





**కరీంనగర్ టౌన్,సెప్టెంబర్ 3(ప్రజాజ్యోతి )**

వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని నగరంలో పారిశుధ్య నిర్వహణ, దోమల నియంత్రణ, ఖాళీ స్థలాల్లో వర్షపు నీరు నిల్వ కాకుండా తీసుకోవాల్సిన చర్యలు, సీజనల్ వ్యాధుల నివారణపై కరీంనగర్ నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ మున్సిపల్ అధికారులు, శానిటరీ సూపర్వైజర్లు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, జవాన్లతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. నగరంలోని పలు డివిజన్లలో నివాస గృహాల మధ్య, ఇళ్ల చుట్టుపక్కల ఉన్న ఖాళీ స్థలాల్లో వర్షపు నీరు నిల్వ ఉండటం వల్ల దోమల వృద్ధి చెంది డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా వంటి సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందే ప్రమాదం ఉందన్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ప్రతి డివిజన్‌లో జవాన్లు, పారిశుధ్య సిబ్బంది క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించి నీరు నిలిచే ఖాళీ స్థలాలను గుర్తించాలని సూచించారు. సంబంధిత స్థల యజమానులకు వెంటనే నోటీసులు జారీ చేసి, నీరు నిల్వ కాకుండా మట్టి లేదా మొరం నింపడం, కలుపు మొక్కలు, చెత్తాచెదారం తొలగించడం, అవసరమైన చోట నీటి ప్రవాహ మార్గాలను ఏర్పాటు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నోటీసులు జారీ చేసినప్పటికీ నిర్లక్ష్యం చేసే స్థల యజమానులపై మున్సిపల్ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.ఖాళీ స్థలాలతో పాటు ఇళ్ల పరిసరాలు, నిర్మాణంలో ఉన్న భవనాలు, సెల్లార్లు, పాత టైర్లు, కొబ్బరి చిప్పలు, పూలకుండీలు, నీటి తొట్టెలు, ఓవర్‌హెడ్ ట్యాంకులు, కూలర్లు తదితర ప్రదేశాల్లో నీరు నిల్వ ఉండకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని మేయర్ సూచించారు. ప్రధాన రహదారులు, అంతర్గత వీధులు, డ్రైనేజీలు, నాలాలు, కల్వర్టుల్లో పేరుకుపోయిన చెత్త, పూడికను ముందుగానే తొలగించి వర్షపు నీరు సాఫీగా ప్రవహించేలా చూడాలని అధికారులను ఆదేశించారు. చెత్త సేకరణలో ఎలాంటి అంతరాయం లేకుండా వాహనాలు, సిబ్బందిని సిద్ధంగా ఉంచడంతో పాటు సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు.దోమల నివారణకు నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో లియాంటీ లార్వా మందుల పిచికారీ, ఫాగింగ్‌లి కార్యక్రమాలను అవసరమైన మేరకు చేపట్టాలని ఆదేశించారు. పారిశుధ్య సమస్యలు, నీటి నిల్వకు సంబంధించి ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించేందుకు డివిజన్‌వారీ కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని తెలిపారు. చేపట్టిన పారిశుధ్య పనుల వివరాలను ఫొటోలతో సహా ప్రతిరోజూ ఉన్నతాధికారులకు సమర్పించాలని ఆదేశించారు.మున్సిపల్ పారిశుధ్య, ఇంజినీరింగ్, ప్రజారోగ్య విభాగాలు సమన్వయంతో పనిచేసి నగరంలో ఎక్కడా నీటి నిల్వలు, చెత్త పేరుకుపోవడం, డ్రైనేజీలు పొంగిపొర్లడం వంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని మేయర్ స్పష్టం చేశారు. అధికారులు కేవలం ఫిర్యాదులు వచ్చిన ప్రాంతాల్లోనే కాకుండా అన్ని డివిజన్లలో నిరంతరం క్షేత్రస్థాయి తనిఖీలు నిర్వహించాలని సూచించారు.ప్రజలు కూడా తమ ఇళ్లు, ఖాళీ స్థలాలు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిల్వ కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మేయర్ కొలగాని శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. సీజనల్ వ్యాధుల నివారణలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని పేర్కొన్నారు. వర్షాకాలంలో ప్రజలకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు, పారిశుధ్య ఇబ్బందులు తలెత్తకుండా అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో, బాధ్యతాయుతంగా పనిచేయాలని మేయర్ కొలగాని శ్రీనివాస్ ఆదేశించారు.ఈ సమావేశం లో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, అదనపు కమిషనర్లు సువార్థ, ఎన్.డి. అయాజ్,అసిస్టెంట్ కమిషనర్ రాజమనోహర్, శానిటరీ సూపర్‌వైజర్ శ్యామ్ రాజ్, వెటర్నరీ డాక్టర్ దుర్గాప్రసాద్, జవాన్లు, శానిటరీ ఇన్స్పెక్టర్లు ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీర్లు స్వామి, రమేష్ మరియు అధికారులు పాల్గొన్నారు.

# కొండాపూర్ వాసుల కష్టాలు తీరాయి.. బస్సు పునఃప్రారంభం

## - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సహకారంతో తీరిన ప్రయాణికుల కష్టాలు

## సర్పంచ్ గౌతమి ప్రశాంత్ కృషితో తిరిగి బస్సు సౌకర్యం

**కోనరావుపేట, ఆగస్టు 3 (ప్రజా జ్యోతి):**

కోనరావుపేట మండలం కొండాపూర్ గ్రామానికి బస్సు సౌకర్యం లేకపోవడంతో గ్రామస్తులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రజలు పడుతున్న అవస్థలను గుర్తించిన సర్పంచ్ వంకాయల గౌతమి ప్రశాంత్, వెంటనే ఈ విషయాన్ని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లారు. అలాగే సిరిసిల్ల డిపో మేనేజర్ ప్రకాష్‌రావును కలిసి గ్రామానికి బస్సు సర్వీసును పునరుద్ధరించాలని కోరారు. సమస్య తీవ్రతను అర్థం చేసుకున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక చొరవ తీసుకోవడంతో గ్రామానికి తిరిగి బస్సు రాకపోకలు ప్రారంభమయ్యాయి.బస్సు సర్వీసు పునఃప్రారంభం కావడంతో ప్రయాణికుల కష్టాలు తీరాయి. గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ గౌతమి ప్రశాంత్ మాట్లాడుతూ.. కొండాపూర్ ప్రజల రవాణా కష్టాలను గుర్తించి ప్రత్యేక శ్రద్ధతో బస్సును పునఃప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు గ్రామ ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సహకరించిన సిరిసిల్ల డిపో మేనేజర్ ప్రకాష్‌రావుకు, కోనరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడికి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.



# మంథని శివారులో గుడుంబా స్థావరంపై పోలీసుల దాడి

## - 2వేల లీటర్ల బెల్లం పానకం ధ్వంసం



**మంథని, సెప్టెంబర్ 02 (ప్రజాజ్యోతి):**

మంథని మున్సిపాలిటీ పరిధిలో నిర్మానుష్య ప్రాంతంలో గుడుంబా స్థావరంపై మంథని సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బుద్దె స్వామి ఆధ్వర్యంలో గురువారం దాడి చేసి ధ్వంసం చేశారు. అక్రమంగా గుడుంబా తయారీకి ఉపయోగించే బెల్లం పానకాన్ని నిల్వ చేసినట్లు అందిన సమాచారంతో సీఐ స్వామి ఆధ్వర్యంలో మంథని పోలీసులు దాడి నిర్వహించారు. ఈ దాడిలో ప్లాస్టిక్ క్యాన్లు, డ్రమ్ముల్లో నిల్వ చేసిన సుమారు 2 వేల లీటర్ల బెల్లం పానకాన్ని పోలీసులు గుర్తించి ధ్వంసం చేశారు. అక్రమ గుడుంబా తయారీకి ఉపయోగించే ఈ పానకం ధ్వంసం చేశారు. ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని నిబంధనల ప్రకారం పంచుల సమక్షంలో స్వాధీనం చేసుకుని, అక్కడికక్కడే ధ్వంసం చేశామని, ఈ ఘటనపై దర్యాప్తు కొనసాగిస్తుమన్నారు. గుడుంబాను డంప్ చేసిన లేదా అక్రమంగా తయారు చేసి నిల్వ, రవాణా, విక్రయాలకు పాల్పడుతున్న వ్యక్తులను గుర్తించి చర్యలు చేపట్టామన్నా రు. అక్రమంగా గుడుంబా తయారీ, నిల్వ, రవాణా లేదా విక్రయానికి పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ తెలిపారు. అక్రమంగా తయారు చేసే గుడుంబాను ఎట్టి పరిస్థితుల్లోనూ సేవించవద్దని పోలీసులు ప్రజలకు సూచించారు.



గుడుంబా ఆరోగ్యానికి తీవ్ర హానికరమై, కొన్ని సందర్భాల్లో ప్రాణనష్టానికి కూడా దారితీసే ప్రమాదం ఉందని తెలిపారు. మంథని సర్కిల్, పోలీస్ స్టేషన్ పరిధిలో గుడుంబా తయారీ, నిల్వలు, విక్రయానికి సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిసినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించే వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని సీఐ స్వామి తెలిపారు. ఈ దాడిలో హెడ్ కానిస్టేబుళ్లు కృష్ణ నాయక్, రమేష్ రావు, కానిస్టేబుళ్లు శివ, అజిత్, సతీష్, అంజి పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డిపేట తాసిల్దారుగా...... ఆడెపు దివ్య జ్యోతి...

**ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 3 (ప్రజా జ్యోతి)**

ఎల్లారెడ్డిపేట మండల తాసిల్దారుగా ఆడపు దివ్య జ్యోతి గురువారం బాధ్యతలు స్వీకరించారు. కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.



# సెప్టెంబర్ 5న జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల ప్రదానోత్సవం

## - జిల్లా విద్యాశాఖాధికారి జి.శారద

**పెద్దపల్లి ప్రతినిధి సెప్టెంబర్-03 ప్రజా జ్యోతి;**



జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 5వ తేదీన నిర్వహించనున్న వేడుకల్లో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించనున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి జి. శారద గురువారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ వేడుకలకు జిల్లాలో ఎంపికైన ఉత్తమ ఉపాధ్యాయులందరూ సెప్టెంబర్ 5న ఉదయం 10:30 గంటలకు సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరగనున్న జిల్లా స్థాయి కార్యక్రమంలో పాల్గొని, విజయవంతం చేయాలని జిల్లా విద్యాశాఖాధి కారి ఆ ప్రకటనలో తెలిపారు.

# ఎస్ఐఆర్-2 ప్రక్రియను పరిశీలించిన కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి

## - బీఎల్‌ఏలకు తగిన సూచనలు.. అర్హులైన ప్రతి ఓటు తుది జాబితాలో ఉండేలా చూడాలని ఆదేశం

**వీణవంక, సెప్టెంబర్ 3(ప్రజాజ్యోతి )**



వీణవంక మండలంలో కొనసాగుతున్న ఎస్ఐఆర్-2 ప్రక్రియను హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎస్ఐఆర్ ఇన్‌చార్జి కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి పరిశీలించారు. వీణవంక మండలం కొండపాక గ్రామంలోని 97, 98 బూత్‌ల పరిధిలో నోటీసులు అందుకున్న ఓటర్ల ఇళ్లకు బీఎల్ఏలు, బీఎల్ఓలతో కలిసి వెళ్లి ఓటర్లతో మాట్లాడారు. సంబంధిత ఆధారాలను సేకరించి ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఎక్కువ శాతం నోటీసులు అందుకున్న వారిలో 2002లో ఓటు వేసిన ఓటర్లకు, వారి వారసుల వయస్సుల్లో తేడాలు ఉన్నవారు ఉన్నారని తెలిపారు. అలాగే తండ్రి పేరు, ఇంటి పేరులో వ్యత్యాసాలు ఉన్నవారు, 2002 ఓటరు జాబితా మ్యాపింగ్‌కు సంబంధించి సరైన సమాచారం అందించని వారు కూడా ఉన్నారని పేర్కొన్నారు. ఇలాంటి అంశాలపై బీఎల్ఏలు ప్రత్యేక దృష్టి సారించి, ప్రతి కేసుకు సంబంధించి అవసరమైన ఆధారాలను దగ్గరుండి సేకరించాలని సూచించారు. అర్హత కలిగిన ఏ ఒక్క ఓటరు కూడా తుది జాబితాలో కోల్పోకుండా, వారి ఓట్లు నమోదు అయ్యే విధంగా బాధ్యతతో పనిచేయాలని బీఎల్ఏలకు నరేందర్‌రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్, నియోజకవర్గ ఈఆర్వో కోఆర్డినేటర్ మొలుగూరి సదయ్య, గ్రామ సర్పంచ్ దాట్ల వీరాస్వామి, ఈదునూరి పైడి కుమార్, మ్యాడగొని శ్రీనివాస్, మహమ్మద్ సజ్జు తదితరులతో పాటు బీఎల్ఏలు రామకృష్ణ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించాలి

## ఉత్సవ కమిటీలకు పోలీసుల సూచనలు






**కరీంనగర్ క్రైం, సెప్టెంబర్ 03,(ప్రజాజ్యోతి):**

గణేష్ ఉత్సవాలు2026ను భక్తిశ్రద్ధలు,క్రమశిక్షణ,సామరస్యంతో ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించాలని పోలీస్ అధికారులు నిర్వాహకులకు సూచించారు.గురువారం గణేష్ ఉత్సవ కమిటీల నిర్వాహుకులకు టౌన్ ఏసీపీ వెంకటస్వామి పలు సూచనలు చేశారు,ఉత్సవాల నిర్వహణకు అవసరమైన అనుమతులు,ఎన్ఓసీలు పొందడంతో పాటు మండపాల వివరాలను పోలీసులకు అందజేయాలని తెలిపారు.రహదారులు, ఫుట్‌పాత్‌లు,అత్యవసర మార్గాలకు ఇబ్బంది కలిగించేలా మండపాలు ఏర్పాటు చేయరాదని,విద్యుత్ భద్రత,ఫైర్ ఎక్స్‌టింగ్విషర్లు,సీసీ కెమెరాల ఏర్పాటుపై శ్రద్ధ వహించాలని సూచించారు.విరాళాల సేకరణలో ఎలాంటి బలవంతం చేయరాదన్నారు.లౌడ్‌స్పీకర్లు,డీజేలను నిబంధనలకు లోబడి వినియోగించాలని, గొడవలు,మద్యం,జూదం,చట్టవిరుద్ధ కార్యకలాపాలకు తావివ్వరాదని హెచ్చరించారు. ఇతరుల మనోభావాలను దెబ్బతీసే నినాదాలు, పోస్టర్లు, ప్రసంగాలు చేయరాదని,సోషల్ మీడియాలో వదంతులు ప్రచారం చేయవద్దన్నారు.నిమజ్జనం సందర్భంగా పోలీసుల అనుమతితో నిర్ణయించిన మార్గంలోనే ఊరేగింపు నిర్వహించాలని,అనుమతించిన వాహనాల్లోనే విగ్రహాలను తరలించాలని తెలిపారు.నిర్ణయించిన నిమజ్జన ప్రదేశాల్లోనే విగ్రహాలను నిమజ్జనం చేసి, భక్తులు లోతైన నీటిలోకి వెళ్లకుండా వాలంటీర్లు పర్యవేక్షించాలని సూచించారు.అన్ని శాఖలతో సమన్వయం చేసుకుంటూ ప్రజల భద్రత,శాంతిభద్రతల పరిరక్షణకు నిర్వాహకులు సహకరించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో 1,2,3 టౌన్ ఇన్స్పెక్టర్లు రామ్ చందర్ రావు,సృజన్ రెడ్డి,తిరుమల గౌడ్ తదితరులు పాల్గొన్నారు,

# వీణవంకలో బీఆర్ఎస్ భారీ నిరసన

**వీణవంక, సెప్టెంబర్ 3 (ప్రజాజ్యోతి)**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తయిన సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రవ్యాప్త పిలుపు మేరకు వీణవంక మండల కేంద్రంలో గురువారం భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, రైతులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రకటించిన ఆరు గ్యారెంటీలు, 420 హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయడంలో విఫలమైందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ శ్రేణులు నినాదాలు చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను గుర్తుచేస్తూ 'కాంగ్రెస్ బాకీ కార్డు'లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ.. 100 రోజుల్లో హామీలను అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజులు పూర్తయినా ప్రజలకు సమాధానం చెప్పడం లేదని విమర్శించారు. రైతు భరోసా, రూ.2 లక్షల రుణమాఫీ, ధాన్యానికి రూ.500 బోనస్, మహిళలకు నెలకు రూ.2,500 సాయం, నిరుద్యోగ భృతి, ఉద్యోగాల భర్తీ వంటి హామీలను ప్రభుత్వం విస్మరించిందని ఆరోపించారు. రాష్ట్రంలో రైతులు యూరియా కొరత,





సాగునీటి సమస్యలు, సంక్షేమ పథకాల అమలులో జాప్యంతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మహిళలు, రైతులు, నిరుద్యోగులు, విద్యార్థులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ అమలు చేసే వరకు బీఆర్ఎస్ రాజీలేని పోరాటం కొనసాగిస్తుందని కౌశిక్ రెడ్డి స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను గ్రామగ్రామాన ప్రజల్లోకి తీసుకెళ్లి ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బండ శ్రీనివాస్, వాల బాలకిషన్ రావు, ముసిపట్ల తిరుపతి రెడ్డి, మాడ సదావ రెడ్డి, విజయభాస్కర్ రెడ్డి, కామిడి శ్రీనివాస్ రెడ్డి, సిద్ధిపల్లి మహిపాల్ రెడ్డి, నీల కుమారస్వామి, దాసరపు రాధాకృష్ణ, కాసర్ల సుధాకర్, జక్కు నారాయణ, ముత్యాల శంకర్, నాగిడి సంజీవ రెడ్డి, కాంతారెడ్డి మధుసూదన్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, అడిగిప్పుల సత్యనారాయణతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆయిల్‌పామ్‌తో రైతుకు దీర్ఘకాలిక ఆదాయం

## - రామగుండం నియోజకవర్గంలో సాగు విస్తరణకు ప్రత్యేక ప్రాధాన్యత
## - పాలకుర్తి ఎంఆర్‌ఓ కార్యాలయ ప్రాంగణంలో ఎకరం డెమో ఫీల్డ్ ఏర్పాటు

**పెద్దపల్లి ప్రతినిధి సెప్టెంబర్ 4 ప్రజా జ్యోతి:**

రామగుండం నియోజకవర్గంలో ఆయిల్‌పామ్ సాగు విస్తరణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఎమ్మెల్యే మాక్కన్‌సింగ్ రాజ్ ఠాకూర్ తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ఆయిల్‌పామ్ సాగును విస్తృతంగా చేపట్టేలా చర్యలు వేగవంతం చేయాలని ఉద్యానశాఖ అధికారులను ఆదేశించారు.పాలకుర్తి మండలంలో నూతనంగా నిర్మించిన ఎంఆర్‌ఓ కార్యాలయ భవనాన్ని గురువారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులకు ఆయిల్‌పామ్ సాగుపై ప్రత్యక్ష అవగాహన కల్పించేందుకు కార్యాలయ ప్రాంగణంలో ఉద్యానశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎకరం విస్తీర్ణంలోని ఆయిల్‌పామ్ డెమో ఫీల్డ్‌ను ప్రారంభించారు.నూతన ఎంఆర్‌ఓ కార్యాలయాన్ని సందర్శించే రైతులకు ఆయిల్‌పామ్ సాగు విధానం, మొక్కల పెంపకం, సంరక్షణ, దిగుబడి తదితర అంశాలను ప్రత్యక్షంగా వివరించేలా డెమో ఫీల్డ్ ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రైతులకు ఆయిల్‌పామ్ సాగుతో లభించే దీర్ఘకాలిక ఆదాయం, ప్రభుత్వ ప్రోత్సాహకాలు, సాగు పద్ధతులపై విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు.

**రూ.24,025కు ఎఫ్ఎఫ్‌బీఎస్ ధర**

జిల్లా ఉద్యానశాఖ అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ.. ఆయిల్‌పామ్ ఎఫ్ఎఫ్‌బీఎస్ (ఫ్రీఫీడ్) ధర ప్రస్తుతం రూ.24,025కు పెరిగిందని తెలిపారు. ఆయిల్‌పామ్ చరిత్రలో ఇప్పటివరకు ప్రకటించబడిన అత్యధిక ధర ఇదేనని పేర్కొన్నారు. పెరిగిన ధరల నేపథ్యంలో రైతులు ఆయిల్‌పామ్ సాగు వైపు మరింతగా ఆకర్షితులై దీర్ఘకాలికంగా అధిక ఆదాయం పొందే అవకాశం ఉందన్నారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ఆయిల్‌పామ్ సాగు విస్తరణకు ఉద్యానశాఖ తరపున సాంకేతిక మార్గదర్శకాలు, అవగాహన



కార్యక్రమాలు, సాగు ప్రోత్సాహక చర్యలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. రైతులు ఆయిల్‌పామ్ సాగుపై అవగాహన పెంచుకుని అందుబాటులో ఉన్న ప్రభుత్వ ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ), ఆర్డీఓ, మండల ప్రత్యేక అధికారి, తహసీల్దార్, ఎంపీడీఓ, రామగుండం ఏసీపీతో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

# రైతులు తమ వ్యవసాయ సమయంలో ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

- రీజన్ అగ్రి ప్రాజెక్టు ఫీల్డ్ ఆఫీసర్ రాజశేఖర్..

**ముత్తారం సెప్టెంబర్ ,03 (ప్రజా జ్యోతి)**

రైతులు తమ పొలాలలో పని చేసే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని రీజన్ అగ్రి ప్రాజెక్టు ఫీల్డ్ ఆఫీసర్ రాజశేఖర్ తెలిపారు. గురువారం రోజున మండలంలోని హరిపురం గ్రామంలో రీజన్ అగ్రి ప్రాజెక్ట్ లో భాగంగా అంగన్వాడి టీచర్లతో కలిసి కమ్యూనిటీ డెవలప్మెంట్ లో భాగంగా రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఫీల్డ్ ఆఫీసర్ ఎస్ రాజశేఖర్ మాట్లాడుతూ వ్యవసాయం పనిచేసేటప్పుడు రైతులు వారి కుటుంబ సభ్యులు కూలీలు వారి ఆరోగ్యం పై భద్రత గురించి అవగాహన కల్పించారు బాల కార్మిక వ్యవస్థ, ప్లాస్టిక్ కాలుష్య నివారణ గురించి అత్యంత విషపూరితమైన పురుగుమందులను వాడడం వల్ల కలుగు నష్టాలను వివరించారు పి పీ ఈ యొక్క ప్రాముఖ్యతను ప్రథమ చికిత్స కిట్ ఉపయోగాలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎక్స్టెన్షన్ ఆఫీసర్ స్వప్న అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ మండలశాఖ ఆధ్వర్యంలో సంబరాలు

**తిమ్మాపూర్, సెప్టెంబర్ 3(ప్రజాజ్యోతి) :-**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి సంబురాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా బండారి రమేశ్ మాట్లాడుతూ పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో సంక్షేమ పథకాలకు నోచుకోని ప్రజలు కాంగ్రెస్ ప్రజాపాలనలో లబ్ధిపొందుతుంటే గిట్టని గులాబీ పార్టీ నాయకులు కాంగ్రెస్ పాలనపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని విమర్శించారు. పదేళ్ల పాలనలో ఏమీ చేయని కారణంగానే ప్రజలు ఎన్నికల్లో బీఆర్ఎస్ బుద్ధిచెప్పారన్నారు. అయినప్పటికీ ఆ పార్టీ నేతల్లో మార్పు రావడం లేదని, మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ డాక్టర్ కవ్వంపల్లిపై అసత్య ప్రచారాలు చేయడమే పనిగా పెట్టుకున్నారని రమేశ్ విమర్శించారు.ఇక అసత్య ప్రచారాలపై ఊర్కోబోమని, చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమాల్లో నుస్తులాపూర్ ప్యాక్స్ చైర్మన్ మోరపల్లి రమణారెడ్డి,పార్టీ నాయకులు దావు సంపత్ రెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాసరావు,శ్రీగిరి రంగారావు,కుంట రాజేందర్ రెడ్డి, మామిడి అనిల్ కుమార్,బుధారపు శ్రీనివాస్,కొత్త తిరుపతిరెడ్డి,కొండల్ రావు,బుధారపు శ్రీనివాస్,అసోధ శ్రీనివాస్,చింతిరెడ్డి లక్ష్మారెడ్డి, గొట్టెముక్కుల సంపత్ రెడ్డి,శ్రీనివాస్, తమ్మనవేణి రాములు యాదవ్, శ్రీనివాస్ రెడ్డి,పోతుగంటి శ్రీనివాస్,జావీద్, చింతల తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కోరా , ఎ.ఎన్.సి పాఠశాలల్లో ముందస్తు శ్రీకృష్ణాష్టమి వేడుకలు

**కరీంనగర్ టౌన్, సెప్టెంబర్ 3(ప్రజాజ్యోతి)**

నగరంలోని కోరా హైస్కూల్, ఎ.ఎన్.సి పాఠశాలల్లో గురువారం ముందస్తు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. పాఠశాలల ప్రాంగణాలు మామిడి తోరణాలు, పూల అలంకరణలు, మట్టీలతో పండుగ శోభను సంతరించుకున్నాయి.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన చైర్మన్ మహిపాల్ రెడ్డి, డైరెక్టర్లు వరప్రసాద్, రాంరెడ్డి, సింహాచలం హరికృష్ణ, వంగాల సంతోష్ రెడ్డి శ్రీకృష్ణుని విగ్రహానికి జ్యోతి ప్రజ్వలన చేసి, పూలమాలలు వేసి వేడుకలను ప్రారంభించారు.ఈ సందర్భంగా చిన్నారులు శ్రీకృష్ణుడు, బాలకృష్ణుడు, రాధాదేవి వేషధారణలో వేదికపై సందడి చేశారు. విద్యార్థులతో ఉట్టి కొట్టించే కార్యక్రమం, భగవద్గీత శ్లోక పఠనం, కృష్ణలీలలపై సాంస్కృతిక నృత్యాలు, భజనలు నిర్వహించారు. చిన్నారుల ప్రదర్శనలు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను విశేషంగా ఆకట్టుకున్నాయి.చైర్మన్ మహిపాల్ రెడ్డి, డైరెక్టర్ వంగాల సంతోష్ రెడ్డి మాట్లాడుతూ.. చిన్నారుల్లో చిన్ననాటి నుంచే భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, ఆధ్యాత్మిక విలువలను పెంపొందించాలనే ఉద్దేశంతో పాఠశాలలో ఇలాంటి పండుగలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.వేడుకల్లో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# పెద్దపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ మండల, పట్టణ అధ్యక్షుల నియామకం


- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణరావు సిఫారసు మేరకు నియామకాలు
- పార్టీ బలోపేతానికి కృషి చేస్తాం

పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్ 3 ప్రజా జ్యోతి;


కట్కూరి సుధాకర్ రెడ్డి, పెద్దపల్లి మండల అధ్యక్షులు


చిలుక సతీష్ బాబు, సుల్తానాబాద్ మండల అధ్యక్షులు



మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, ఓదెల మండల అధ్యక్షులు


గజవేన సదయ్య యాదవ్, కాల్వ శ్రీరాంపూర్ మండల అధ్యక్షులు


బొజ్జ శ్రీనివాస్, జూలపల్లి మండల అధ్యక్షులు


భూతగడ్డ సంపత్, పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు


వేగోలపు అబ్బయ్య గౌడ్, సుల్తానాబాద్ పట్టణ అధ్యక్షులు


సామ రాజేశ్వర్ రెడ్డి, ఎలిగేడు మండల అధ్యక్షులు

పెద్దపల్లి నియోజకవర్గంలోని మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులను నియమిస్తూ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు, రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు సిఫారసు మేరకు ఈ నియామకాలు చేపట్టినట్లు తెలిపారు.

నూతనంగా నియమితులైన అధ్యక్షుల వివరాలు ఇలా ఉన్నాయి.

పెద్దపల్లి మండలం: కట్కూరి సుధాకర్ రెడ్డి
పెద్దపల్లి పట్టణం: భూతగడ్డ సంపత్
సుల్తానాబాద్ మండలం: చిలుక సతీష్ బాబు
సుల్తానాబాద్ పట్టణం: వేగోలపు అబ్బయ్య గౌడ్
ఎలిగేడు మండలం: సామ రాజేశ్వర్ రెడ్డి
జూలపల్లి మండలం: బొజ్జ శ్రీనివాస్
ఓదెల మండలం: మూల ప్రేమ్ సాగర్ రెడ్డి
కాల్వ శ్రీరాంపూర్ మండలం: గజవేన సదయ్య యాదవ్

ఈ నియామకాలు సెప్టెంబర్ 3, గురువారం నుంచి అమల్లోకి వస్తాయని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ తెలిపారు.

నూతన అధ్యక్షులుగా నియమితులైన వారు తమపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్‌తో పాటు పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని, పార్టీ ప్రతిష్ఠకు ఎలాంటి భంగం కలగకుండా సమష్టిగా పనిచేస్తామని పేర్కొన్నారు.

# గీర్వాణి విద్యాలయంలో ముందస్తు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

చొప్పదండి, ఆగస్టు 3(ప్రజాజ్యోతి)

చొప్పదండి పట్టణంలోని గీర్వాణి విద్యాలయంలో శ్రీకృష్ణ జన్మాష్టమి ముందస్తు వేడుకలను పాఠశాల చైర్మన్ కొండ గంగయ్య, ప్రిన్సిపాల్ కె. కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. చైర్మన్ మాట్లాడుతూ దుష్ట శిక్షణ,శిష్టరక్షణ, ధర్మాన్ని నిలబెట్టడానికి శ్రీకృష్ణుడు కృష్ణపక్ష అష్టమి నాడు జన్మించాడని, అందుకనే కృష్ణాష్టమి వేడుక జరుపుకుంటామని వివరించారు. విద్యార్థిని,విద్యార్థులు రాధాకృష్ణుల వేషధారణలతో, ఆటపాటలతో అలరించారు. ఉట్టి కొట్టే కార్యక్రమంలో కూడా పాల్గొన్నారు. కోఆర్డినేటర్ కు కోడూరి నాగరాజు, సిరిపురం శ్రీనివాస్, యోగ మాస్టర్ సత్తినేని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 3 (ప్రజా జ్యోతి)

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో శ్రీ కృష్ణాష్టమి వేడుకలను విద్యార్థులు ఉపాధ్యాయులు యజమాన్యం ఉత్సాహంగా ఘనంగా నిర్వహించారు .శ్రీకృష్ణుని బాల జీవితాన్ని ప్రతిబింబించే విధంగా ఆకర్షణమే వేషధారణతో సాంస్కృతిక కార్యక్రమాలు పాటలు నృత్యాలు ప్రదర్శనలతో విద్యార్థిని విద్యార్థులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మహమ్మద్ లతీఫ్ ప్రిన్సిపాల్ శరత్, సంతోష్ ,అత్రు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ఇంటర్ కళాశాలల పై చర్యలు తీసుకోవాలి

- ఏ ఐ ఎస్ బి రాష్ట్ర ఉపాధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్

కొత్తపల్లి / సెప్టెంబర్ 3 , (ప్రజా జ్యోతి )

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న కార్పొరేట్ ఇంటర్మీడియట్ కళాశాలల అనుమతులను రద్దు చేయాలని ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్ ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కార్పోరేట్ కళాశాలలు ఫీజుల దోపిడీ ప్రధాన లక్ష్యంగా పనిచేస్తున్నాయని విద్యార్థిని విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నాయని తక్షణమే నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న కళాశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లేకపోవడం వల్ల విద్యాశాఖ పూర్తిస్థాయిలో గాడి తప్పిందని తక్షణమే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాశాఖకు మంత్రి నియమించాలని లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట వంశీ గణేష్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# ముగిసిన మండల స్థాయి ఎస్జీఎఫ్ క్రీడా పోటీలు





**ముస్తాబాద్, అక్టోబర్ 3 (ప్రజా జ్యోతి):**

ముస్తాబాద్ మండల్ నామాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జడ్పీహెచ్ఎస్) ఆవరణలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్జీఎఫ్) ఆధ్వర్యంలో మూడు రోజులుగా నిర్వహించిన మండల స్థాయి క్రీడా పోటీలు గురువారం ముగిశాయి. ముగింపు కార్యక్రమంలో విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి అంబటి రవీందర్ మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో ఎంతో ఆసక్తి, ఉత్సాహం కనబరిచారని తెలిపారు. క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలను పెంపొందించడంతో పాటు శారీరక, మానసిక ఆరోగ్యానికి దోహదపడతాయని పేర్కొన్నారు. క్రీడా పోటీల్లో బాలుర విభాగంలో కబడ్డీ, వాలీబాల్‌లో గురుకుల పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానాన్ని సాధించారు. బాలికల విభాగంలో నామాపూర్ జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు ప్రథమ స్థానం, ఆవునూరు జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు ద్వితీయ స్థానంలో నిలిచారు. విజేతలకు కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎల్ల బాల్ రెడ్డి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మాదాస్ అనిల్, ఉప సర్పంచ్ కొమురయ్య, ప్రధానోపాధ్యాయులు హనుమంతరెడ్డి, ఎస్జీఎఫ్ కన్వీనర్ అనిల్ గౌడ్, పీఈటీలు శ్రీనివాస్, రాజశేఖర్, శ్యామ్, పరశురాములు, నరేష్ తదితరులు పాల్గొన్నారు. ఇదే వార్తను కావాలంటే "ప్రజాజ్యోతి" పత్రిక శైలిలో మరింత ఆకర్షణీయమైన టైటిల్‌తో కూడా తయారు చేసి ఇవ్వగలను.

# క్రీడలే ఆరోగ్యానికి బాట..

## - విద్యార్థులు ఆటల్లో రాణించాలి

## - ఎంఈఓ ఆరేపల్లి రాజయ్య

**సుల్తానాబాద్,: సెప్టెంబర్ 3 (ప్రజా జ్యోతి)**



విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని, క్రీడలతో శారీరక దారుఢ్యంతోపాటు మానసిక ఉల్లాసం కలుగుతుందని సుల్తానాబాద్ మండల ఎంఈఓ ఆరేపల్లి రాజయ్య అన్నారు. క్రీడలే ఆరోగ్యానికి బాట అని పేర్కొన్నారు. సుల్తానాబాద్ పట్టణంలోని ఇండియన్ పబ్లిక్ స్కూల్‌లో మూడు రోజులుగా నిర్వహించిన మండల స్థాయి ఎస్‌జీఎఫ్ క్రీడా పోటీలు గురువారం ముగిశాయి. ముగింపు కార్యక్రమానికి ఎంఈఓ ఆరేపల్లి రాజయ్య, పెద్దపల్లి జిల్లా ఎస్‌జీఎఫ్ కార్యదర్శి కనుకుంట్ల లక్ష్మణ్, ఇండియన్ పబ్లిక్ స్కూల్ చైర్మన్ మాటేటి సంజీవ్‌కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ.. విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు ఎస్‌జీఎఫ్ పోటీలు ఎంతో దోహదపడతాయన్నారు. క్రీడల్లో ప్రతిభ కనబరిచి జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. జిల్లా ఎస్‌జీఎఫ్ కార్యదర్శి కనుకుంట్ల లక్ష్మణ్ మాట్లాడుతూ.. క్రీడల్లో గెలుపోటములను సమానంగా స్వీకరించి క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలన్నారు. క్రమశిక్షణ, పట్టుదల, సమయపాలనతో సాధన చేస్తే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చన్నారు. అనంతరం వివిధ క్రీడాంశాల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు బహుమతులు, పతకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ మండల ఎస్‌జీఎఫ్ కార్యదర్శి తాండ్ర ప్రణయ్, ఆల్ఫోర్స్ ప్రిన్సిపల్ సత్యం, సీనియర్ ఖోఖో క్రీడాకారుడు బైరగోని రవీందర్, ఖేల్ ఇండియా కోచ్ గెల్లు మధుకర్, టగ్ ఆఫ్ వార్ జిల్లా కార్యదర్శి సంపత్, వ్యాయామ ఉపాధ్యాయులు దాసరి ప్రసాద్, వెంకటేష్, ఆసియా, శ్రీవాణి, సంధ్య, సత్యనారాయణ, శివ, సతీష్, జ్యోతి, రాజేష్, వెంకటలక్ష్మి, సునీత తో పాటు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలనలో రైతులను ముంచిందే తప్ప ఓరుగ పెట్టింది శూన్యం

## - మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి విమర్శ.

**కాల్వ శ్రీరాంపూర్ సెప్టెంబర్ 3 (ప్రజా జ్యోతి)**

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు అమలు కాని 420 హామీలను రైతులకు ఇచ్చి అధికారంలోకి వచ్చి న తర్వాత హామీలను విస్మరించి మోసం చేసిందని పెద్దపల్లి మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి .కాంగ్రెస్ పార్టీ పాలనను విమర్శించారు .కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో వ్యవసాయ రంగ విధ్యాంసంపై. టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదేశాల మేరకు. అంబేద్కర్ విగ్రహం నుండి. ప్రధాన రహదారుల గుండా రైతు సదస్సు పోరుబాట కార్యక్రమాన్ని గురువారం రోజున నిర్వహించారు. అనంతరం కేజీఎన్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి వంగ ల తిరుపతిరెడ్డి. మాజీ ఎంపీపీ నూనెటి సంపత్ .వైస్ ఎంపీపీ జూకంటి శిరీష. సర్పంచులు తీగల నాగరాజు. సదాశివరెడ్డి మాజీ సర్పంచులు . నాగార్జున రావు. సిరికొండ కొమురయ్య. గోనే శ్యామ్. మాజీ కో ఆప్షన్ సభ్యుడు ఇబ్రహీం . టీ. ఆర్. ఎస్. నాయకులు మాదాసి చందర్ .నిదానపురం దేవయ్య .వివేక్ పటేల్. టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# తనుశ్రీలో పెట్టుబడి భావితరాలకు భవిత - తనుశ్రీ సీఎండీ ఎలుక సంతోష్

**తిమ్మాపూర్, సెప్టెంబర్ 3 (ప్రజాజ్యోతి):-**

కరీంనగర్ జిల్లా కేంద్రంలోని తనుశ్రీ హెడ్ ఆఫీస్ లో గురువారం జరిగినటువంటి మీటింగ్ లో తనుశ్రీ సీఎండి ఎలుక సంతోష్ కుమార్ మాట్లాడుతూ భూమిపై పెట్టిన పెట్టుబడి భవిష్యత్తులో మీ పిల్లలకు ఎంతగానో ఉపయోగపడుతుందని అలాగే ఆస్తి పరులు అంటే భూమి ఉన్న వారు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్లు లత రెడ్డి,డి జ్యోతి,కొంపెల్లి హిమజ, సౌమ్యరెడ్డి, శ్యామల, పద్మమ్మ, ఎలుక దేవన్న, ఆంజ నేయులు,నరేష్,రవి,జర్నలిస్ట్ కొంపెల్లి శాంతికుమార్, మాతంగి రమేష్, అనిల్,శాంత కుమార్ తనుశ్రీ మేనేజ్మెంట్ తదితరులు పాల్గొన్నారు.



# పదిరా హత్య కేసు నిందితుడు అరెస్టు రిమాండ్ - సీఐ వెంకటేష్

**ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 3(ప్రజా జ్యోతి)**

ఎల్లారెడ్డిపేట మండలంలోని పదర గ్రామంలో బుధవారం రాత్రి దారుణంగా భార్యను హత్య చేసిన ముస్తాబాద్ మండలం చీకోడ్ గ్రామానికి చెందిన పల్లెపు సురేష్ అనే వ్యక్తిని పల్లపు జ్యోతి లకు కుటుంబ కలహాలు జరగగా ఆమెపై అనుమానం పెంచుకున్నాడు పథకం ప్రకారం బుధవారం నాడు పది రా గ్రామానికి వచ్చి అతని భార్య జ్యోతి పై విచక్షణ రైతంగా తాను వెంట తెచ్చుకున్న కత్తితో గొంతుపై శరీర భాగాలపై పాశావికంగా హత్య చేశాడు. అడ్డువచ్చిన మృతురాలు తల్లి గండికోట ఎల్లవ్వ పై కూడా అదే కత్తితో దాడి చేసి తీవ్రంగా గాయపరచాడు ఈ దాడితో పల్లెపు జ్యోతి అక్కడికక్కడే మృతిచెందగా తీవ్రయాలైన గండికోట ఎల్లవ్వ ను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు మృతురాలు కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఎల్లారెడ్డిపేట సిఐ వెంకటేష్ సురేష్ పై హత్య కేసు నమోదు చేస్తూ అరెస్టు చేసే రిమాండ్ పంపారు శాంతిభద్రతలకు విగాథం కలిగించే విధంగా ప్రవర్తిస్తే కఠిన పరిణామాలు ఉంటాయని సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేష్ హెచ్చరించారు.



# కాంగ్రెస్ పాలనపై భగ్గుమన్న బి.ఆర్ఎస్ పార్టీ..

- మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు నెరవేర్చాలని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం..- రైతు కష్టాలకు కన్నీళ్లకు కాంగ్రెస్ పాలనే కారణం..

- మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్..





**ముత్తారం, సెప్టెంబర్ 03 (ప్రజా జ్యోతి)**

మండలం కేంద్రంలో గురువారం రోజు బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఎలక్షన్ల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు వంద రోజుల్లో నెరవేరుస్తాం అని. ప్రజలకు ఇచ్చిన హామీలు వెయ్యి రోజులు గడిచిన నెరవేర్చడం లేదని మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు పోతి పెద్ది కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యవసాయ రంగం సంక్షోభంలోకి నెట్టబడిందని ఆరోపిస్తూ ప్రజల పక్షాన బీఆర్ఎస్ పార్టీ పోరుబాట పట్టింది. మంథని మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి జిల్లా మాజీ జడ్పీ చైర్ పర్సన్ పుట్ట మధుకర్ చేతుల మీదుగా మండల కేంద్రంలో బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభించి నా అనంతరం వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతుల సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మండిపడుతూ సాగునీరు, వ్యవసాయం,యూరియా కొరత,రైతుబీమా తదితర అంశాలపై కేటీఆర్ పిలుపుమేరకు ముత్తారం మండల కేంద్రంలో రైతు సదస్సులు నిర్వహించింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం రాకముందు వంద రోజుల్లో 420 హామీలు అమలు చేస్తాను అని చెప్పి వెయ్యి రోజుల పాలన దాటిన రైతాంగానికి ఒరిగిందేమిటని ప్రశ్నిస్తూ ఆయన తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. పంట పండించాలన్నా, ఎరువు దొరకాలన్న యుద్ధమే చేయాల్సి వస్తుందని ఎద్దేవా చేశారు. వానాకాలం సాగు సమయంలో యూరియా కోసం రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. రైతు పొలంలో ఉండాల్సిన సమయంలో యూరియా కోసం దుకాణాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చిందని ప్రభుత్వాన్ని నిలదీశారు. యూరియా కోసం యాప్‌లపై ఆధారపడే విధానం రైతుల సమస్యలను మరింత పెంచిందని విమర్శించారు. సాగునీటి ప్రాజెక్టులపై నిర్లక్ష్యం చేస్తూ రైతుకు నీళ్లే కరువయ్యాయని, సాగునీటి రంగాన్ని నిర్లక్ష్యం చేయడం వల్ల రైతులు సాగు విషయంలో అనిశ్చితిని ఎదుర్కొంటున్నారని బీఆర్ఎస్ ఆరోపించింది. గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన సాగునీటి ప్రాజెక్టుల పురోగతి,కాలువల నిర్వహణ,చెరువుల పునరుద్ధరణపై ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణ చూపాలని డిమాండ్ చేసారు. రైతు కుటుంబానికి ఆపద సమయంలో అండగా నిలిచే రైతుబీమాపై కూడా వారు తీవ్రంగా విమర్శలు చేసారు. రైతుకు కేవలం హామీలు కాకుండా సకాలంలో పెట్టుబడి సాయం,బీమా,ఎరువులు, సాగునీరు,ఉచిత విద్యుత్ అందించాలని డిమాండ్ చేసింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కెసిఆర్ నేతృత్వంలో రుణమాఫీ,రైతుబంధు, రైతుబీమా,సాగునీటి ప్రాజెక్టులు,24 గంటల ఉచిత విద్యుత్ వంటి పథకాలతో రైతులకు అండగా నిలిచిందని బీఆర్ఎస్ నేతలు గుర్తుచేస్తున్నారు. కాంగ్రెస్ హామీల వర్షం కురిపించి అమలులో మాత్రం కరువు చూపిస్తోందని అన్నారు. ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిస్థాయిలో అమలు చేయడం లేదని బీఆర్ఎస్ ఆరోపించింది. రైతు భరోసా,రుణమాఫీ, రైతుబీమా,ఎరువుల సరఫరా వంటి అంశాల్లో ప్రభుత్వం విఫలమైందని విమర్శించింది. ఇక రైతు సమస్యలపై మాటలకే పరిమితం కాకుండా పొలంలో రైతు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యకు పరిష్కారం చూపే వరకు పోరాటం కొనసాగిస్తామని బీఆర్ఎస్ నేతలు స్పష్టం చేశారు. మొత్తంగా, కాంగ్రెస్ ప్రభుత్వ వ్యవసాయ విధానాలపై బీఆర్ఎస్ చేపట్టిన రైతు సదస్సులు రాజకీయంగా వేడి పెంచుతున్నాయి. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కిషన్ రెడ్డి,ముత్తారం మాజీ వైస్ ఎంపీపీ, గ్రామ సర్పంచ్ రవీందర్ రావు, మాజీ ఎంపీపీ లక్కారం సర్పంచ్ అత్తే చంద్రమౌళి,మాజీ సింగిల్ విండో చైర్మన్ గుజ్జులరాజిరెడ్డి, మాజీ ఎంపీపీ ముత్తయ్య, మాజీ సర్పంచ్ల ఫోరమ్ అధ్యక్షులు నూనె కుమార్, ముత్తారం బి ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఆలుఓజు రవీందర్, మాజీ సర్పంచ్ ఇల్లందుల అశోక్ గౌడ్, సీనియర్ నాయకులు బాబు రెడ్డి, ఓరుగంటి రాజిరెడ్డి, షేర్ స్వామి, ఎర్రబెల్లి పాపారావు, బిక్కినేని సుధాకర్ రావు, దాసరి దామోదర్, బాలమల్లు, మాజీ ఎంపిటిసి మల్యాల రాజయ్య, పలువురు మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు గీకురు రవీందర్ కన్నుమూత

## - కానిస్టేబుల్ ఉద్యోగాన్ని వదిలి ఉద్యమించిన గొప్ప బహుజన బిడ్డ రవీందర్

## - రవీందర్ మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్





**చిగురుమామిడి/సెప్టెంబర్ 03, ప్రజా జ్యోతి,**

తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు,ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు గీకురు రవీందర్ అనారోగ్యంతో గురువారం కన్నుమూశారు.ఆయన మరణం మండల రాజకీయ రంగంతోపాటు బహుజన లోకానికి తీరని లోటును మిగిల్చింది.చిగురుమామిడి మండలంలో తెలంగాణ మలిదశ ఉద్యమాన్ని ముందుండి నడిపించిన ఏకైక నాయకుడిగా గీకురు రవీందర్ గుర్తింపు పొందారు.ప్రత్యేక రాష్ట్రం కోసం తన ప్రభుత్వ ఉద్యోగమైన కానిస్టేబుల్ పోస్టుకు సైతం రాజీనామా చేసి, ఉద్యమ పథంలో దూకారు.నమ్మిన సిద్ధాంతం కోసం, తెలంగాణ సాధన కోసం నిరంతరం పోరాడిన గొప్ప బీసీ బిడ్డగా ఆయన చరిత్రలో నిలిచిపోయారు.ప్రజా సేవకుడిగా ఆయన ప్రస్థానం ఎంతోస్ఫూర్తిదాయకమని,రెండుసార్లు చిగురుమామిడి సర్పంచ్‌గా, సింగిల్ విండో డైరెక్టర్‌గా, జెడ్పీటీసీగా, జెడ్పీ ఫ్లోర్ లీడర్‌గా ఆయన బాధ్యతలు నిర్వహించారు.గతంలో తెలంగాణ రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) మండల అధ్యక్షుడిగా కూడా సేవలందించారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా బహుజనుల ఆత్మగౌరవం కోసం, వారి హక్కుల కోసం నిరంతరం పోరాడారు. ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడిగా క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారు.గీకురు రవీందర్ వ్యక్తిగత జీవితంలో ఎన్నో కష్టాలను ఎదుర్కొన్నారు. కొంతకాలం క్రితం రవీందర్ భార్య అనారోగ్యంతో మరణించారు. భార్యను కోల్పోయిన దుఃఖంలోనూ, ఇద్దరు కూతుర్ల భవిష్యత్తు కోసం ఆలోచిస్తూనే ఆయన ప్రజా జీవితాన్ని వీడలేదు. చివరి శ్వాస వరకు ప్రజల కోసమే బతికిన ఆయన జీవితం ఎంతోమందికి ఆదర్శం, స్ఫూర్తిదాయకమని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు.ఆయన మృతి పట్ల పలువురు రాజకీయ, బహుజన సంఘాల నాయకులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు తమ గాఢ సానుభూతిని తెలియజేశారు.తెలంగాణ మలిదశ ఉద్యమానికి,బహుజన సంక్షేమానికి తన జీవితాన్ని ధారపోసిన గీకురు రవీందర్ అకాల మరణంతో ఆయన ఇద్దరు కుమార్తెలు పూర్తిగా అనాథలుగా మారారు. గతంలోనే తల్లిని కోల్పోయిన ఆ పిల్లలు, ఇప్పుడు తండ్రిని కూడా కోల్పోయి తీవ్ర దిక్కుతోచని స్థితిలో పడిపోయారు.తెలంగాణ స్వరాష్ట్రం కోసం ప్రభుత్వ ఉద్యోగాన్ని సైతం త్యాగం చేసిన ఒక గొప్ప ఉద్యమకారుడి కుటుంబం ఈరోజు ఇంతటి కష్టాల్లో పడటం అత్యంత బాధాకరమని,తెలంగాణ ప్రభుత్వం,జిల్లాకు చెందిన మంత్రి పొన్నం ప్రభాకర్ తక్షణమే స్పందించి బాధ్యత కుటుంబాన్ని అన్ని రకాలుగా ఆర్థికంగా ఆదుకోవాలని కోరుతున్నారు.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు, చిగురుమామిడి మండల మాజీజడ్పీటీసీ గీకురు రవీందర్ మృతి పట్ల రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర దిగ్భ్రాంతి, సంతాపం వ్యక్తం చేశారు.గీకురు రవీందర్ మృతి పార్టీకి, వ్యక్తిగతంగా తనకు తీరని లోటని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం రవీందర్ అందించిన సేవలను ఈ సందర్భంగా ఆయన స్మరించుకున్నారు. నికార్సైన కాంగ్రెస్ కార్యకర్తగా పార్టీ కోసం అంకితభావంతో పనిచేశారని కొనియాడారు.రవీందర్ కుటుంబ సభ్యులకు మంత్రి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ విషాద సమయంలో రవీందర్ కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థించారు. గీకురు రవీందర్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని మంత్రి పొన్నం ప్రభాకర్ భరోసా ఇచ్చారు.కన్నతండ్రికి కూతురు నిప్పు పెట్టే సంఘటన పలువురుని కంటతడి పెట్టించింది.ఈ కార్యక్రమాలలో మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అందే సురేష్,కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి బడుకోలు దేవేందర్ రెడ్డి,ముదిరాజ్ మహాసభ రాష్ట్ర వర్కింగ్ గుర్రాల మల్లేశం ముదిరాజ్,డిసిసి కార్యదర్శి సాంబారి బాబు,సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు మార్క రాజ్ కుమార్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు చిట్టుమల్ల రవీందర్,దాసరి ప్రవీణ్ కుమార్ నేత, పలు గ్రామాల సర్పంచులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సీఈఐఆర్ పోర్టల్‌తో పోయిన సెల్‌ఫోన్ రికవరీ




**ధర్మారం, సెప్టెంబరు3(ప్రజా జ్యోతి):**

ధర్మారం నుంచి ఆటోలో ప్రయాణిస్తుండగా మే నెలలో పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను ధర్మారం పోలీసులు సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో గుర్తించి బాధితురాలికి అప్పగించారు.లక్సెట్టిపేట మండలం గుల్లకోట గ్రామానికి చెందిన సాగే ప్రేమలత మే నెలలో ధర్మారం నుంచి ఆటోలో వెళ్తుండగా తన సెల్‌ఫోన్ పోగొట్టుకున్నారు. దీంతో ఆమె సీఈఐఆర్ (జజు×=) పోర్టల్‌లో ఫిర్యాదు చేసి దరఖాస్తు చేసుకున్నారు.ఈ మేరకు పోలీసులు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి సెల్‌ఫోన్‌ను గుర్తించి రికవరీ చేశారు. అనంతరం గురువారం ప్రేమలతకు సెల్‌ఫోన్‌ను తిరిగి ఎస్సై శ్రీకాంత్ అప్పగించారు.ఈ సందర్భంగా ప్రజలు తమ మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్నప్పుడు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయాలని పోలీసులు సూచించారు.

# గౌతమ్ ఉన్నత పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు

## - కృష్ణుడు, గోపికల వేషధారణలో చిన్నారుల సందడి

## - ఆటపాటలతో అలరించిన విద్యార్థులు.. ఉట్టికొట్టి సంబరాలు







**కోరుట్ల, సెప్టెంబర్ 3 ప్రజాజ్యోతి**

కోరుట్ల పట్టణంలోని గౌతమ్ ఉన్నత పాఠశాలలో శ్రీకృష్ణుని జన్మదినాన్ని పురస్కరించుకుని కృష్ణాష్టమి వేడుకలను అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పాఠశాల ఆవరణలో నిర్వహించిన ఈ వేడుకల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని సంప్రదాయ పద్ధతిలో కృష్ణాష్టమి సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. రంగురంగుల దుస్తులు ధరించి, కృష్ణుడి బాల్య లీలలను ప్రతిబింబించే విధంగా ఆటపాటలతో సందడి చేశారు. చిన్నారుల వేషధారణలు, వారి చక్కటి ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలతో పాఠశాల ఆవరణలో పండుగ వాతావరణం నెలకొంది.

**- ఉట్టికొట్టి.. ఉత్సాహంగా సంబరాలు**

కృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా ఉట్టికొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని ఉట్టికొట్టి కృష్ణుని జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో ఆనందోత్సాహాలను నింపింది. ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి కృష్ణాష్టమి వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు.

**- పండుగల ప్రాధాన్యతను పిల్లలకు వివరించిన కరస్పాండెంట్**

ఈ సందర్భంగా గౌతమ్ విద్యాసంస్థల కరస్పాండెంట్ యం.ఎ. గఫార్ మాట్లాడుతూ భారతీయ సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని విద్యార్థులకు తెలియజేయాలనే ఉద్దేశంతో పాఠశాలలో వివిధ పండుగలను నిర్వహిస్తున్నామని తెలిపారు. సాంప్రదాయాలకు అతీతంగా కృష్ణాష్టమి వేడుకలను అందరూ కలిసి జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. శ్రీకృష్ణుని జన్మదినాన్ని కృష్ణాష్టమిగా ఎందుకు జరుపుకుంటారు, శ్రీకృష్ణుని జీవిత విశేషాలు, ఆయన బోధనలు, బాల్య లీలల గురించి విద్యార్థులకు వివరించారు. పండుగలు కేవలం వేడుకలకే పరిమితం కాకుండా వాటి వెనుక ఉన్న ఆధ్యాత్మిక, సాంస్కృతిక ప్రాధాన్యతను పిల్లలు తెలుసుకోవాలని సూచించారు. కృష్ణుడు, గోపికల వేషధారణలో చిన్నారులు చేసిన ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని పాఠశాల నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రెసిడెంట్ యం.ఎ. కిజర్, కరస్పాండెంట్ యం.ఎ. గఫార్, జాయింట్ సెక్రటరీ యం.ఎ. అఫ్రోజ్, ప్రిన్సిపాల్స్ గోపి మారాసి, క్రిస్టినా, ఇన్‌చార్జీలు శంకర్, అముతులీక్ వదూద్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఊసన్న పల్లె పాఠశాలలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**కాల్వ శ్రీరాంపూర్ సెప్టెంబర్ 3 (ప్రజా జ్యోతి)**

కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని .ఉషన్నపల్లె పాఠశాలలో .ముందస్తు కృష్ణాష్టమి వేడుకలను గురువారం రోజున విద్యార్థులు ఘనంగా నిర్వహించారు .విద్యార్థులు కృష్ణుడు. గోపికలు వేషధారణ లు. చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో. హెచ్ఎం ఈర్ల సమ్మయ్య. ఉపాధ్యాయులు. అమృత. సురేష్ కుమార్. మంద శ్రీవాణి. ఎడ్ల స్రవంతి. బండారి సరిత. విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# ఉచిత కుట్టుమిషన్ శిక్షణతో స్వయం ఉపాధి

**జమ్మికుంట, సెప్టెంబర్03 (ప్రజాజ్యోతి):**

జమ్మికుంటలోని బీసీఐటీ కార్తికేయ ఐటీఐ కళాశాలలో ఉచిత కుట్టుమిషన్ శిక్షణ పూర్తి చేసిన విద్యార్థినులకు చైర్మన్ లెంకలపెల్లి శరత్‌కుమార్ సర్టిఫికెట్లను అందజేశారు. ఆరు, మూడు నెలల శిక్షణ పొందిన పలువురు విద్యార్థినులు ప్రస్తుతం స్వయం ఉపాధితో పాటు వివిధ రంగాల్లో ఉద్యోగాలు చేస్తున్నారని సంస్థ చైర్మన్ లెంకలపెల్లి శరత్‌కుమార్ తెలిపారు. శిక్షణ సర్టిఫికెట్‌తో ప్రభుత్వం అందించే రుణాలు, ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవచ్చన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, ఓసీ విద్యార్థినులకు ఉచిత కుట్టుమిషన్, బ్యూటిషియన్ కోర్సుల్లో అడ్మిషన్లు కొనసాగుతున్నాయని, ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.



# రైతులపై వివక్ష చూపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

## - మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

**కొడిమ్యాల, సెప్టెంబర్ 3,(ప్రజాజ్యోతి):**

కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలనలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ విమర్శించారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు నిరసనలో ఆయన మాట్లాడారు.రైతులకు రూ.15 వేల రైతుభరోసా, రూ.2 లక్షల రుణమాఫీ, మహిళలకు రూ.4 వేల పింఛన్ ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. వాటిని పూర్తిగా అమలు చేయలేదన్నారు. హామీలు నెరవేర్చకుండా ర్యాలీలు ఎందుకు నిర్వహిస్తున్నారని ప్రశ్నించారు. మండలంలో పలువురు రైతులకు రుణమాఫీ పూర్తికాలేదని, ఎరువులు, విత్తనాల కోసం ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.కేసీఆర్ హయాంలో రైతుబంధు, రైతుబీమా, 24 గంటల విద్యుత్, సాగునీటితో రైతులకు అండగా నిలిచామని పేర్కొన్నారు. ప్రస్తుతం సాగునీరు, విద్యుత్ సమస్యలు నెలకొన్నాయని ఆరోపించారు. హామీలు అమలు చేసే వరకు బీఆర్ఎస్ పోరాటం కొనసాగిస్తుందని రవిశంకర్ స్పష్టం చేశారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పులి వెంకటేష్,మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పుణుగోటి కృష్ణారావు,నాయకులు పిడుగు ప్రభాకర్ రెడ్డి,సురుగు శ్రీనివాస్,కొత్తూరి స్వామి,చంద్రమోహన్ రెడ్డి,పర్లపల్లి ప్రభుదాస్,రొడ్డ శరత్,చందు,సాగర్,తదితరులు పాల్గొన్నారు.



# ప్రాథమిక పాఠశాలలో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు,

**ఎండపల్లి, సెప్టెంబరు 3, ప్రజా జ్యోతి,**

మండలంలోని గుల్లకోట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గురువారం ముందస్తుగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు చందూరి రాజిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు శ్రీకృష్ణుడి జన్మ విశిష్టత, భగవద్గీత సందేశం, ధర్మాన్ని కాపాడేందుకు ఆయన చూపిన మార్గం గురించి వివరించారు. సుమారు 40 మంది విద్యార్థులు శ్రీకృష్ణుడు, గోపికలు, గోపాలకుల వేషధారణలతో అలరించారు. అనంతరం ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. చిన్నారులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు పరిచయం చేయాలనే ఉద్దేశంతో వేడుకలు నిర్వహించినట్లు రాజిరెడ్డి తెలిపారు. ఉపాధ్యాయులు రవీందేవి, ఆర్. మాలతి, వి. ప్రశాంత్, కే. కృష్ణారెడ్డి, ఎన్. శ్రీలత, పూర్వ ప్రాథమిక శిక్షకురాలు శిరీష తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలకు సేవ చేయడమే లయన్స్ క్లబ్ ప్రధాన లక్ష్యం..!

**రాయికల్, సెప్టెంబర్ 03 (ప్రజా జ్యోతి)**

ప్రజలకు సేవ చేయడమే లయన్స్ క్లబ్ ప్రధాన లక్ష్యం అని లయన్స్ క్లబ్ అధ్యక్షులు వాసం ప్రసాద్ అన్నారు.గురువారం రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామ మున్నూరు కాపు సంఘ భవనంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కరీంనగర్ రేకుర్తి కంటి హాస్పిటల్ వైద్యులచే ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు.ఉచిత కంటి వైద్య శిబిరంలో 122 మందికి కంటి పరీక్షలు చేయగా 43 మందిని ఆపరేషన్ కోసం గుర్తించి రేకుర్తి కంటి హాస్పిటల్ కు వైద్యుతో సహా తరలి వెళ్లారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.లయన్స్ క్లబ్ సుమారు 3579 మందికి కంటి ఆపరేషన్లతో పాటుగా మరెన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. ప్రోగ్రాం చైర్మన్ లయన్ తంగేళ్ల రమేష్ మాట్లాడుతూ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఉచిత వైద్య సేవలు అందించేందుకు భవిష్యత్తులోనూ మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తాం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎంబారి గౌతమి వెంకటేష్,లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కనపర్తి శ్రీనివాస్,కోశాధికారి సుధవేణి మురళి,చార్టర్డ్ ప్రెసిడెంట్ మోర హన్మాండ్లు,టెక్నీషియన్ ప్రభాకర్,క్లబ్ సభ్యులు మచ్చ శేఖర్,దాసరి గంగాధర్,కుర్మ సుదర్శన్ రెడ్డి,కట్ల నర్సయ్య,సత్యనారాయణ, పారిపెల్లి శివప్రసాద్,సింగిల్ విండో చైర్మన్ రాజలింగం,గ్రామీణ వైద్యులు గణేష్ తదితరులు పాల్గొన్నారు.



# వరి సాగులో నీటి పొదుపు మంత్రం.. 'ఏడబ్ల్యూడీ'

## - మండల వ్యవసాయ అధికారి, కమల్ల మహేష్

**ఎండపల్లి, సెప్టెంబర్ 3, ప్రజా జ్యోతి**




ఆత్మ (వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ) ఆధ్వర్యంలో మండలంలోని శానబండలో గురువారం రైతుబడి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి కామల్ల మహేష్ వరి పంటను ఆశించే వివిధ రకాల పురుగులు, తెగుళ్ల నివారణ చర్యలను రైతులకు వివరించారు. సకాలంలో సస్యరక్షణ చర్యలు చేపడితే పంట నష్టాన్ని నివారించవచ్చన్నారు. అవసరం లేకుండా అధిక మోతాదులో రసాయనాలు వినియోగిస్తే మిత్రపురుగులు నశించడంతోపాటు పెట్టుబడి వ్యయం పెరుగుతుందని హెచ్చరించారు. అనంతరం వరి సాగులో నీటి పొదుపునకు ఆల్టర్నేట్ వెట్టింగ్ అండ్ డ్రైయింగ్ (ఏడబ్ల్యూడీ) పద్ధతిపై క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. పొలంలో రంధ్రాలున్న ప్లాస్టిక్ పైపును ఏర్పాటు చేసి నీటి మట్టాన్ని పరిశీలించే విధానాన్ని రైతులకు చూపించారు. నీరు పూర్తిగా ఆరిన తర్వాతే మళ్లీ నీటిని అందించడం వల్ల వేర్లు బలపడతాయని తెలిపారు. ఈ పద్ధతితో 2030 శాతం వరకు సాగునీటిని ఆదా చేయవచ్చన్నారు. మిథేన్ వాయు ఉద్గారాలను తగ్గించి పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతుందని వివరించారు. కార్యక్రమంలో సర్పంచి గాదం భాస్కర్, వ్యవసాయ విస్తరణ అధికారి సందీప్, రైతులు పాల్గొన్నారు.

# విన్నర్స్ స్కూల్‌లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**కొడిమ్యాల,సెప్టెంబర్ 3,(ప్రజాజ్యోతి):**

మండల కేంద్రంలోని విన్నర్స్ ఇంగ్లీష్ స్కూల్‌లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. చిన్నారులు శ్రీకృష్ణుడు, రాధాదేవి వేషధారణలతో ఆకట్టుకున్నారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలపై చిన్నారుల్లో అవగాహన పెంపొందించడమే కార్యక్రమం ఉద్దేశమని పాఠశాల యాజమాన్యం తెలిపింది.



# ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**కొడిమ్యాల, సెప్టెంబర్ 3,(ప్రజాజ్యోతి):**

మండల కేంద్రంలోని విజ్ డమ్,విద్యాభారతి పాఠశాలలో ముందస్తు శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు గోపికలు, శ్రీకృష్ణుడి వేషధారణలతో అలరించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి, చిన్నారులతో ఉట్టి కొట్టే కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.




# శిక్షణతో ప్రజాసేవకు మరింత పదును

## - సర్పంచ్ స్వప్న జలంధర్

**కథలాపూర్, సెప్టెంబర్ 3(ప్రజాజ్యోతి):**

మండలంలోని పోతారం గ్రామ సర్పంచ్ ధర్మపురి స్వప్న జలంధర్ హైదరాబాద్‌లోని డాక్టర్ మర్రిచెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ (ఎంసీఆర్ హెచ్ఆర్డీ)లో నిర్వహించిన సెంటర్ ఫర్ ఇంటర్నేషనల్ రిలేషన్స్ అండ్ సెక్యూరిటీ (సీఐఎస్) శిక్షణను పూర్తి చేశారు. శిక్షణలో పరిపాలన, భద్రత, అంతర్జాతీయ సంబంధాలపై అవగాహన కల్పించారు. శిక్షణ పూర్తిచేసిన సందర్భంగా గురువారం సంస్థ అధికారులు ఆమెకు సర్టిఫికెట్ అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇలాంటి శిక్షణతో గ్రామాభివృద్ధి, ప్రజాసేవలో మరింత సమర్థవంతంగా పనిచేసేందుకు ఉపయోగపడుతుందని స్వప్న జలంధర్ తెలిపారు.



ప్రజాజ్యోతి
శుక్రవారం 04 సెప్టెంబర్ 2026

# రాహుల్ గాంధీపై కేసు వెంటనే ఉపసంహరించుకోవాలి

## - దళిత నేత సభ ప్రాంగణాన్ని గంగాజలంతో శుద్ధి చేయడమేంటి?

## - బీజేపీకి దళితులంటే లెక్కలేదా? డీసీసీ అధ్యక్షులు గాజంగి నందయ్య

## - కేసు ఉపసంహరించుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు





**కోరుట్ల,సెప్టెంబర్ 03 ప్రజాజ్యోతి**

అఖిల భారత కాంగ్రెస్ కమిటీ, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పిలుపు మేరకు ఉత్తరాఖండ్ పోలీసులు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై నమోదు చేసిన కేసును వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ కోరుట్ల పట్టణ, మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం నిరసన కార్యక్రమం చేపట్టారు. కోరుట్ల కొత్త బస్టాండ్ సమీపంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గాజంగి నందయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు హాజరయ్యారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం నాయకులు, కార్యకర్తలతో కలిసి రాస్తారోకో నిర్వహించారు.

### - దళిత నేత సభను గంగాజలంతో శుద్ధి చేయడమేంటి?

ఈ సందర్భంగా గాజంగి నందయ్య, జువ్వాడి కృష్ణారావు లు మాట్లాడుతూ ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని హల్ద్వానీ ప్రాంతంలో ఎస్ఐఆర్‌కు సంబంధించిన కార్యక్రమంలో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే పాల్గొని ప్రసంగించిన అనంతరం సభా ప్రాంగణాన్ని అక్కడి బీజేపీ నాయకులు గంగాజలంతో శుద్ధి చేశారని ఆరోపించారు. ఒక దళిత నాయకుడు వచ్చి సమావేశంలో పాల్గొని వెళ్లిన తర్వాత సభా ప్రాంగణాన్ని గంగాజలంతో శుద్ధి చేయడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. ఈ ఘటన దళితుల పట్ల బీజేపీ నాయకుల వైఖరిని ప్రతిబింబిస్తోందని విమర్శించారు.

### - దళితులంటే బీజేపీకి లెక్కలేదా?

భారతీయ జనతా పార్టీకి దళితులంటే గౌరవం లేదని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. దళితులు, బడుగు బలహీన వర్గాలను కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తూ రాజకీయాలు చేయడం సరికాదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుంచి బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం






పోరాడుతోందని పేర్కొన్నారు. సామాజిక న్యాయం, సమానత్వం, రాజ్యాంగ పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు.

### - రాహుల్ గాంధీ మాట్లాడితే కేసు ఎందుకు?

దళితుల పట్ల జరుగుతున్న అన్యాయంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మాట్లాడితే ఆయనపై కేసు నమోదు చేయడం ఎంతవరకు సమంజసమని నాయకులు ప్రశ్నించారు. ప్రజాస్వామ్య దేశంలో ప్రజా సమస్యలపై మాట్లాడే హక్కు ప్రతి ఒక్కరికీ ఉందని, ప్రతిపక్ష నాయకుల గొంతు నొక్కే ప్రయత్నాలు చేయడం సరికాదన్నారు. రాహుల్ గాంధీపై ఉత్తరాఖండ్ పోలీసులు నమోదు చేసిన కేసును వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

### - ఓటు బ్యాంకు రాజకీయాలు మానుకోవాలి

బీజేపీ నాయకులు ఓటు బ్యాంకు రాజకీయాలను పక్కనపెట్టి ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని కాంగ్రెస్ నాయకులు హితవు పలికారు. దళితులు, పేదలు, బడుగు బలహీన వర్గాల హక్కులను కాపాడటంలో ప్రభుత్వాలు బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. రాహుల్ గాంధీపై నమోదు చేసిన కేసును తక్షణమే ఉపసంహరించుకోకపోతే బీజేపీ దళితుల పట్ల అనుసరిస్తున్న వైఖరిని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి, భవిష్యత్తులో మరింత పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో కోరుట్ల మున్సిపల్ చైర్‌పర్సన్ తిరుమల వసంత గంగాధర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పన్నాల అంజిరెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనపై బీఆర్ఎస్ నిరసన

**కథలాపూర్, సెప్టెంబర్ 3(ప్రజాజ్యోతి) :**

కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో బుధవారం కథలాపూర్ మండలంకేంద్రంలో భారీ ధర్నా నిర్వహించారు. కాంగ్రెస్ హామీల అమలుపై బిఆర్ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో హాజరై ప్లకార్డులను ప్రదర్శిస్తూ నిరసన తెలిపారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు,నియోజకవర్గ ఇంచార్జి చలిమేడ లక్ష్మీ నరసింహరావు సూచనలతో ఈ కార్యక్రమం చేపట్టారు. ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావుతో పాటు, తుల ఉమ హాజరయ్యారు. ముఖ్య అతిథిగా హాజరైన చలిమేడ లక్ష్మీ నరసింహారావు మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలుకు నోచుకోలేదని విమర్శించారు. 420 హామీలు, 13 డిక్లరేషన్లు, ఆరు గ్యారెంటీలను ప్రజల ముందు ఉంచి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. వాటిని పూర్తిస్థాయిలో అమలు చేయలేదని ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ ఓటమి తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, మార్క్ ఫెడ్ మాజీ చైర్మెన్ లోక బాపురెడ్డి, గడ్డం భూమారెడ్డి, నాగం భూమయ్య, మహిళా నాయకురాలు గంగం స్వరూప, జవ్వాజి రేవతి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నరు.



# కోతుల బెడదకు శాశ్వత పరిష్కారం చూపాలి: పంచాయతీ అధికారులకు వైఎంఎస్ వినతిపత్రం

**కథలాపూర్, సెప్టెంబర్ 3(ప్రజాజ్యోతి):**

తాండ్రియాల్ గ్రామంలో రోజురోజుకూ పెరుగుతున్న కోతుల బెడద నుంచి ప్రజలను కాపాడాలని, సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతూ యువజన సంఘం (వైఎంఎస్) ప్రతినిధులు స్థానిక అధికారులకు వినతిపత్రం అందజేశారు. గ్రామంలో కోతుల సంఖ్య విపరీతంగా పెరిగిపోవడంతో ప్రజలు, వాహనదారులు తీవ్ర భయాందోళనల నడుమ కాలం వెళ్లదీస్తున్నారని వైఎంఎస్ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. కోతులు ఇళ్లలోకి చొరబడి వస్తువులను ధ్వంసం చేయడంతో పాటు బాటసారులపై దాడులకు పాల్పడుతున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్, ఉపసర్పంచ్, పాలకవర్గ సభ్యులు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, పంచాయతీ కార్యదర్శి, తదితరులను కలిసి సమస్య తీవ్రతను వివరించారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని కోతుల బెడద నివారణకు తక్షణమే తగిన చర్యలు చేపట్టి, సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని వైఎంఎస్ ప్రతినిధులు కోరారు. ఈ కార్యక్రమంలో వైఎంఎస్ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.






# కుట్రలను భగ్నం చేద్దాం.. సెప్టెంబర్ 10 మహాధర్నాను విజయవంతం చేద్దాం: టీపీటీఎఫ్

**బీర్‌పూర్, సెప్టెంబర్ 3 (ప్రజా జ్యోతి):**

ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ మరియు విద్యారంగ సమస్యల పరిష్కారం కేవలం ఐక్య ఉద్యమాల ద్వారానే సాధ్యమవుతుందని తెలంగాణ ప్రగతిశీల ఉపాధ్యాయ సంఘం (టీపీటీఎఫ్) నాయకులు స్పష్టం చేశారు. సమస్యల సేకరణలో భాగంగా బీర్‌పూర్ మండలంలోని వివిధ పాఠశాలలను టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్ల గోవర్ధన్, రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యుడు గొడుగు రఘుపతి యాదవ్ సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గతంలో సాధించుకున్న హక్కులన్నీ ఐక్య పోరాటాల ఫలితమేనని, ఐక్యతను దెబ్బతీసేందుకు కొన్ని శక్తులు చేస్తున్న కుట్రలను తిప్పికొడుతూ సెప్టెంబర్ 10న హైదరాబాద్‌లో జరగబోయే మహాధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.పాలకులు మారినా విద్యారంగం ఇంకా సంక్షోభంలోనే ఉందని, ఎన్నికల హామీలను మరిచి ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్య వైఖరిని వారు తీవ్రంగా ఖండించారు. 2023 ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం ప్రస్తుత ప్రభుత్వం సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని డిమాండ్ చేశారు. ఇందులో భాగంగా పీఆర్‌సీని వెంటనే అమలు చేస్తూ పెండింగ్ డీఏలను విడుదల చేయాలని, సీపీఎస్‌ను పూర్తిగా రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని (ఓపీఎస్) పునరుద్ధరించాలని కోరారు. అలాగే హెల్త్ కార్డుల సాంకేతిక సమస్యలను సవరించాలని, పక్క రాష్ట్రాల తరహాలో 2003 డీఎస్సీ వాళ్లకు పాత పెన్షన్ వర్తింపజేయాలని, ఉద్యోగ, పెన్షనర్ల బకాయిల కోసం నెలకు రూ. 2 వేల కోట్లు విడుదల చేయడంతో పాటు ఆర్థికేతర సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాధ్యులు ఆర్మూర్ భీమరాజు, మండల బాధ్యులు కడారి ప్రకాష్, గొడుగు మధుసూదన్, చీర్నేని రవి, మెరుగు విగ్నేష్, వన్నెల గంగారం తదితరులు పాల్గొన్నారు.

# ఎండపల్లికి పాలిటెక్నిక్.. పాశిగాంలో ట్రామా కేర్

## - అభివృద్ధి పనులకు పెద్దపీట.. అర్హులందరికీ స్మార్ట్ రేషన్ కార్డులు

## - మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ హామీ





**ఎండపల్లి: సెప్టెంబర్ 3 ప్రజా జ్యోతి**

విద్య, వైద్య రంగాల్లో ఎండపల్లి ప్రాంతానికి మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ తెలిపారు. ఎండపల్లి మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు చేసుకునే పరిస్థితి ఉండేదని, కాంగ్రెస్ ప్రభుత్వంలో అర్హులైన ప్రతి కుటుంబానికి స్మార్ట్ రేషన్ కార్డులు అందిస్తున్నామని మంత్రి తెలిపారు. కార్డుదారులకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు.

**పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటుకు కృషి,**

ఎండపల్లి మండలంలో పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేయడానికి కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. మండలంలో ఐటీఐ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పాసిగాంలో ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు చేసి ఉమ్మడి వెల్గటూర్ మండల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తామని ప్రకటించారు.నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్, ధర్మపురిలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేసినట్లు గుర్తుచేశారు. రోళ్లవాగు ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తి చేయడంతో పాటు రంగదామునిపల్లి చెరువు, జంగల్‌నాల ప్రాజెక్టులను అభివృద్ధి చేసి సాగునీటి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు.

**అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు**

ఎండపల్లి గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. సీసీ రోడ్లు, డ్రైనేజీ, ఎస్సీ కమిటీ హాల్ నిర్మాణాలను పూర్తి చేస్తామని తెలిపారు. ఎండపల్లిలో ఎక్స్‌ప్రెస్ బస్సు నిలిచేలా చర్యలు తీసుకోవడంతో పాటు జూనియర్ కళాశాల ఏర్పాటుకు కృషి చేస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో సర్పంచి మారం సునీత, అదనపు కలెక్టర్ లత, ఆర్డీవో మధుసూదన్, వివిధ శాఖల అధికారులు, మండలంలోని సర్పంచులు పాల్గొన్నారు.

# రెండేళ్ల చిన్నారి వినికిడి కోసం రూ.31 లక్షల సాయం కోరుతున్న తల్లిదండ్రులు

## - కోక్లియర్ ఇంప్లాంట్ శస్త్రచికిత్సకు ఆర్థిక సహాయం అందించాలని

## సీఎం రేవంత్ రెడ్డికి, మంత్రి అల్లూరి లక్ష్మణ్‌కు వినతి

**కోరుట్ల, సెప్టెంబర్ 3 ప్రజాజ్యోతి**

పుట్టిన రెండేళ్లకే తీవ్రమైన వినికిడి లోపంతో బాధపడుతున్న చిన్నారి సరిబుద్దీన్‌కు మెరుగైన వైద్యం అందించేందుకు ఆర్థిక సహాయం చేయాలని అతని తల్లిదండ్రులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ అల్లూరి లక్ష్మణ్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావును కోరారు.జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణానికి చెందిన తకిఉద్దీన్ కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉంది. వారి రెండేళ్ల కుమారుడు సరిబుద్దీన్ తీవ్రమైన వినికిడి సమస్యతో బాధపడుతున్నాడు. వైద్య పరీక్షల అనంతరం చిన్నారికి రెండు చెవుల్లోనూ తీవ్రమైన వినికిడి లోపం ఉన్నట్లు వైద్యులు నిర్ధారించారు.చిన్నారికి సాధారణ వినికిడి పరికరాలు ఉపయోగించినప్పటికీ ఆశించిన స్థాయిలో ప్రయోజనం కనిపించకపోవడంతో, వైద్యులు రెండు చెవులకు కోక్లియర్ ఇంప్లాంట్ శస్త్రచికిత్స చేయించాలని సూచించినట్లు తల్లిదండ్రులు తెలిపారు. చిన్నారి వయస్సు కేవలం రెండేళ్లు మాత్రమే కావడంతో ఈ దశలోనే చికిత్స అందించడం అత్యంత అవసరమని వైద్యులు సూచించినట్లు పేర్కొన్నారు.హైదరాబాద్‌లోని డాక్టర్ రావు'స్ ఈఎన్‌టీ హాస్పిటల్స్ జారీ చేసిన వైద్య అంచనా ప్రకారం రెండు చెవులకు కోక్లియర్ ఇంప్లాంట్, సౌండ్ ప్రాసెసర్ కోసం రూ.26,36,250, శస్త్రచికిత్స మరియు ఆసుపత్రి ఖర్చుల కోసం రూ.4 లక్షలు, ఆరు నెలల స్పీచ్ థెరపీ కోసం రూ.1 లక్ష అవసరమవుతుందని తెలిపారు. మొత్తంగా రూ.31,36,250 ఖర్చు అవుతుందని అంచనా వేశారు.రోజువారీ జీవన అవసరాలను కూడా కష్టపడి సమకూర్చుకునే తమ కుటుంబానికి ఇంతటి భారీ వైద్య ఖర్చును భరించే స్థోమత లేదని చిన్నారి తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. తమ కుమారుడి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని అవసరమైన చికిత్సను ఆలస్యం చేయకుండా అందించాల్సిన పరిస్థితి ఉన్నప్పటికీ, ఆర్థిక ఇబ్బందులు అడ్డంకిగా మారాయని తెలిపారు.చిన్నారి సరిబుద్దీన్‌కు ఈ చిన్న వయస్సులోనే అవసరమైన చికిత్స అందితే భవిష్యత్తులో వినికిడి, మాట అభివృద్ధికి మెరుగైన అవకాశాలు ఉంటాయని వైద్యులు సూచించిన నేపథ్యంలో ప్రభుత్వం మానవతా దృక్పథంతో స్పందించాలని వారు కోరుతున్నారు.రూ.31,36,250 వరకు లేదా ప్రభుత్వ నిబంధనల ప్రకారం సాధ్యమైన గరిష్ఠ స్థాయిలో ఆర్థిక సహాయం మంజూరు చేసి తమ చిన్నారి భవిష్యత్తును కాపాడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి అల్లూరి లక్ష్మణ్, జువ్వాడి నర్సింగరావుకు తల్లిదండ్రులు విజ్ఞప్తి చేశారు.పేదరికం కారణంగా ఒక చిన్నారి వైద్య చికిత్సకు దూరమై భవిష్యత్తును కోల్పోకూడదని, ప్రభుత్వ సహకారం అందితే తమ కుమారుడికి కొత్త జీవితం లభిస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.


TELANGANA'S ONLY FULL NABH ACCREDITED ENT HOSPITAL

DR. RAO'S ENT
Sensitive to your senses

DATE:28-08-2026

ESTIMATION FOR COCHLEAR IMPLANT SURGERY

NAME: MASTER SARIBUDDIN AGE: 2Y/MALE

MASTER SARIBUDDIN, DIAGNOSED AS BILATERAL PROFOUND HEARING LOSS AND THERE IS NO BENEFIT WITH HIGH POWER HEARING AIDS TO IMPROVE CHILD'S SPEECH AND HEARING.

CHILD'S ADVISED TO GO FOR COCHLEAR IMPLANT SURGERY FOR BOTH EAR'S, WE SUGGESTED ADVANCED BIONICS COMPANY MODEL IS HIRES ULTRA 3D IMPLANT WITH CIM30 SOUND PROCESSOR.

COST AND CHARGES ARE MENTIONED AS BELOW.

| | |
|---|---|
| HIRES ULTRA 3D IMPLANT WITH SOUND PROCESSOR FOR BOTH EAR'S | 26,36,250.00 |
| SURGERY COST INCLUDING HOSPITAL CHARGES | 4,00, 000.00 |
| SPEECH THEARPY FOR 6 MONTHS | 1,00,000.00 |
| TOTAL: | 31,36,250.00 |

(INWORDS: THIRTY-ONE LAKHS THIRTY-SIX THOUSAND TWO FIFTY RUPEES ONLY)

THANKS& REGARDS
AUTHRIZED SIGNATORY
DR.RAO'S ENT HOSPITALS.

KPHB | MANIKONDA | KONDAPUR | PUNJAGUTTA





# రామాజీపేటలో హెల్త్ క్యాంప్

**రాయికల్, సెప్టెంబర్ 03 (ప్రజా జ్యోతి)**

రాయికల్ మండలంలోని రామాజీపేట గ్రామంలో ప్రభుత్వ వైద్య బృందం ఆధ్వర్యంలో గురువారము హెల్త్ క్యాంప్ నిర్వహించారు. గ్రామంలోని 103 మంది వివిధ రకాల అనారోగ్య సమస్యల గురించి పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బెజ్జంకి మోహన్ కార్యదర్శి నరేష్ డాక్టర్ కస్తూరి సతీష్, సూపర్వైజర్ శ్రీనివాస్ సత్యనారాయణ ఏఎన్ఎం జలజ ల్యాబ్ రాజమణి ఆశ వర్కర్లు వైద్య బృందం తదితరులు పాల్గొన్నారు.



# బీర్ పూర్ లక్ష్మీ నరసింహస్వామి ఆలయ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలి

## - మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు వినతి

- వేయి సంవత్సరాల చరిత్ర గల పుణ్యక్షేత్రం
- రూ. 5 కోట్ల ప్రత్యేక నిధులు కేటాయించాలని ఆలయ కమిటీ విజ్ఞప్తి
- సానుకూలంగా స్పందించిన రాష్ట్ర మంత్రి

**బీర్‌పూర్, సెప్టెంబర్ 3 (ప్రజా జ్యోతి):**

బీర్ పూర్ మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం, సుమారు వేయి సంవత్సరాల ప్రాచీన చరిత్ర కలిగిన లక్ష్మీ నరసింహస్వామి దేవస్థాన సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని కోరుతూ ఆలయ పాలకమండలి, స్థానిక ప్రజాప్రతినిధులు గురువారం తెలంగాణ రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. స్థానిక శాసనసభ్యుడు డాక్టర్ సంజయ్ కుమార్ చొరవతో ఈ నిధుల మంజూరుకు కృషి చేయాలని వారు మంత్రికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ.. వార్షిక బ్రహ్మోత్సవాల సమయంలో ఈ క్షేత్రానికి సుమారు రెండు లక్షలకు పైగా భక్తులు తరలివస్తారని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. భక్తుల రద్దీకి అనుగుణంగా ఇక్కడ సౌకర్యాలను విస్తరించాల్సిన అత్యవసర పరిస్థితి ఉందని వివరించారు. ఇప్పటికే దాతలు, భక్తుల సహకారంతో కోటి రూపాయల వ్యయంతో ఆలయ మండపం వెడల్పు, గోపుర నిర్మాణం పూర్తి చేసినట్లు తెలిపారు. ఆలయ సమగ్ర అభివృద్ధికి దాదాపు రూ. 5 కోట్ల నిధులు అవసరమని మంత్రికి సమర్పించిన వినతిపత్రంలో పేర్కొన్నారు. ఇందులో భాగంగా ప్రాకార మండపం, యాగశాల, హనుమాన్ మందిరం, రాజగోపురం నిర్మాణం, ఆలయం చుట్టూ విస్తరణ పనులు చేపట్టాల్సి ఉందన్నారు. వీటితో పాటు కోనేరు పునర్నిర్మాణం, ఘాట్ రోడ్డు వెడల్పు, జాతర ప్రాంతానికి వచ్చే రెండు ప్రధాన రహదారుల విస్తరణ, శిథిలావస్థకు చేరిన రథశాల పునర్నిర్మాణానికి ప్రభుత్వం తరపున ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని కోరారు. దీనిపై మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



అత్యంత సానుకూలంగా స్పందించారు. సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన బీర్ పూర్ లక్ష్మీ నరసింహస్వామి ఆలయ అభివృద్ధికి అవసరమైన నిధుల మంజూరుకు ప్రభుత్వం తరపున తన వంతు పూర్తి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ చీర్నేని శ్రీనివాస్, స్థానిక సర్పంచ్ ఎలమట్ల హరీష్, ఉప సర్పంచ్ జితేందర్, ఆలయ కమిటీ సభ్యులు చల్ల లక్ష్మణ్ యాదవ్, చెన్న గంగాధర్, ఎనగంటి సతీష్, యశోద రమేష్, చెట్టిపల్లి సత్యనారాయణ, జైన మాజీ సర్పంచ్ కుంట సుధాకర్, ఆలయ పూజారులు పెద్ద సంతోష్, చిన్న సంతోష్, మధు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సమస్యలపై రాయికల్‌లో భారీ ర్యాలీ






**రాయికల్, సెప్టెంబరు 03 (ప్రజా జ్యోతి)**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనలో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ బీఆర్ఎస్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రాయికల్ పట్టణంలో గురువారం రైతు ర్యాలీ, రైతు సదస్సు నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి రైతులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. గాంధీ విగ్రహం నుంచి మార్కెట్ వరకు పార్టీ జెండాలు, ప్లకార్డులతో భారీ ర్యాలీ నిర్వహిస్తూ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సదస్సుకు బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్‌రెడ్డి, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, జగిత్యాల జిల్లా పరిషత్ తొలి ఛైర్‌పర్సన్ దావ వసంత సురేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

### 24 గంటల ఉచిత విద్యుత్ ఇవ్వాలి

జీవన్‌రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణను సాధించిన కేసీఆర్ హయాంలో వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ అందించామని పేర్కొన్నారు. ప్రస్తుత ప్రభుత్వం అరకొర విద్యుత్ సరఫరాతో రైతులను ఇబ్బందులకు గురిచేస్తోందని ఆరోపించారు. కాళేశ్వరం, ఎస్సారెస్పీ ద్వారా సాగునీటి విషయంలో గత ప్రభుత్వ హయాంలో రైతులకు మేలు జరిగిందన్నారు. కన్నెపల్లి పంప్ నుంచి నీటిని ఎత్తిపోసి రైతులకు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. ధాన్యం కొనుగోళ్లలో తరుగు పేరుతో రైతుల నుంచి కోతలు విధిస్తున్నారని ఆరోపించారు. ట్రక్ షీట్, ధర్మకాంటా తూకాల మధ్య వ్యత్యాసాలను పరిశీలించి, రైతులకు రావాల్సిన మొత్తాన్ని చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇందుకు విజిలెన్స్ విచారణ చేపట్టాలని కోరారు.

### 'కొబ్బరికాయలు కొట్టడం తప్ప అభివృద్ధి ఏదీ లేదు'

జగిత్యాల ఎమ్మెల్యేపై జీవన్‌రెడ్డి విమర్శలు గుప్పించారు. అభివృద్ధి పేరుతో ప్రభుత్వ కార్యక్రమాలకు కొబ్బరికాయలు కొట్టడం తప్ప కొత్తగా చేసిన అభివృద్ధి ఏముందని ప్రశ్నించారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం మంజూరు చేసిన పనులే కొనసాగుతున్నాయని ఆరోపించారు. బిల్లులు చెల్లించకపోవడంతో పలు అభివృద్ధి పనులు నిలిచిపోయాయని అన్నారు. బీడీ కార్మికులు, వృద్ధులు తదితరులకు పెన్షన్ల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. రైతు రాజ్యం రావాలంటే గ్రామీణ ప్రాంత ప్రజలు కులమతాలకు అతీతంగా ఏకమై కేసీఆర్‌కు అండగా నిలవాలని పిలుపునిచ్చారు.

### మల్లాపూర్ చక్కెర ఫ్యాక్టరీని పునరుద్ధరించాలి

మల్లాపూర్ చక్కెర ఫ్యాక్టరీ పునరుద్ధరణ కోసం ఉద్యమం చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఫ్యాక్టరీని తిరిగి ప్రారంభించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని పిలుపునిచ్చారు.

### వెయ్యి రోజులైనా హామీలు అమలు కాలేదు

మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తోందని ఆరోపించారు. కేసీఆర్ హయాంలో రైతులకు రైతుబంధు, రైతుబీమా వంటి పథకాలు అమలు చేసి అండగా నిలిచామని అన్నారు. రైతు రుణమాఫీ విషయంలోనూ ప్రభుత్వం పూర్తిస్థాయిలో అమలు చేయలేదని ఆరోపించారు. యూరియా కోసం రైతులు ఇబ్బందులు పడుతున్నారని, ఎరువుల పంపిణీలో ఆంక్షలు తొలగించాలని డిమాండ్ చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దెబ్బతిన్నదని విమర్శించారు.

### రైతుబీమాను కొనసాగించాలి

దావ వసంత సురేష్ మాట్లాడుతూ.. దేశానికి అన్నం పెట్టే రైతు బాగుంటేనే ఆర్థిక వ్యవస్థ బలంగా ఉంటుందన్నారు. కేసీఆర్ హయాంలో రైతుబీమా, రైతుబంధు ద్వారా రైతు కుటుంబాలకు భరోసా కల్పించామని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం రైతుభరోసా, రైతుబంధు విషయంలో ఇచ్చిన హామీలను పూర్తిగా అమలు చేయలేదని ఆరోపించారు. రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్, సాగునీరు, ఎరువులు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలపై మరింత బలంగా పోరాటం చేస్తామని తెలిపారు. రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా చేయాలి.. ట్రక్ షీట్, ధర్మకాంటా తూకాల వ్యత్యాసాలను సరిచేసి రైతులకు న్యాయం చేయాలి.. మల్లాపూర్ చక్కెర ఫ్యాక్టరీని పునరుద్ధరించాలి.. రైతు సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని బీఆర్ఎస్ నాయకులు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఎలిగేటి అనిల్, శ్రీధర్ రెడ్డి, సౌజన్య, పట్టణ, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# పేద కుటుంబాల పెళ్లి భారానికి హమ్‌దర్ద్ అండా

## - ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సహాయం
## - సేవే లక్ష్యంగా నిరంతరంగా సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్న హమ్‌దర్ద్ ఫౌండేషన్

**కోరుట్ల, సెప్టెంబర్ 3 ప్రజాజ్యోతి**

ఆపదలో ఉన్న వారికి ఆపన్నహస్తం అందిస్తూ, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు అండగా నిలుస్తున్న కోరుట్ల హాజీపూర్ కు చెందిన హమ్‌దర్ద్ ఫౌండేషన్ మరోసారి తన మానవతా దృక్పథాన్ని చాటుకుంది. పేద, మధ్యతరగతి కుటుంబాలపై ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు చేపడుతున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా ఓ నిరుపేద కుటుంబానికి వివాహ ఖర్చుల కోసం రూ. 10,000 ఆర్థిక సహాయాన్ని అందించింది. కోరుట్ల పట్టణం అర్ఫత్ పుర కు చెందిన యం.డి. రఫీఖ్ కుమార్తె వివాహం సందర్భంగా ఎదురవుతున్న ఆర్థిక ఇబ్బందులను గుర్తించిన హమ్‌దర్ద్ ఫౌండేషన్, వివాహ ఖర్చులకు తన వంతు సహాయంగా గురువారం రూ. 10,000 విరాళాన్ని అందించింది. ఆర్థిక పరిస్థితులు అనుకూలంగా లేని కుటుంబాలకు వివాహం వంటి ముఖ్యమైన సందర్భాల్లో అవసరమైన సహాయాన్ని అందించడం ద్వారా వారికి ధైర్యం కల్పించడమే తమ సేవా కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమని ఫౌండేషన్ ప్రతినిధులు తెలిపారు.

**- ప్రతి కుటుంబంలో సంతోషం చూడాలన్నదే లక్ష్యం**

పేద కుటుంబాల్లో వివాహం అంటే ఆర్థికంగా పెద్ద సవాలుగా మారుతున్న పరిస్థితుల్లో, అలాంటి కుటుంబాలకు సమాజంలోని దాతలు, స్వచ్ఛంద సంస్థలు అండగా నిలవాల్సిన అవసరం ఉంది. ఈ నేపథ్యంలో హమ్‌దర్ద్ ఫౌండేషన్ అందిస్తున్న ఆర్థిక సహాయం బాధిత కుటుంబాలకు కేవలం నగదు సాయం మాత్రమే కాకుండా, మీకు మేమున్నాం అనే భరోసాను అందించే మానవతా చేయూతగా నిలుస్తోంది. చిన్న మొత్తమైనా అవసరమైన సమయంలో అందించే సహాయం ఒక కుటుంబానికి ఎంతో విలువైనదిగా మారుతుందనే ఆలోచనతో ఫౌండేషన్ నిరంతరం సేవా కార్యక్రమాలను కొనసాగిస్తోంది. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలను గుర్తించి, వారి అవసరాలకు అనుగుణంగా సహాయం అందించేందుకు ఫౌండేషన్ కృషి చేస్తోంది.

**- సేవా కార్యక్రమాల్లో మరో ముందడుగు**

సమాజంలో ఆర్థిక అసమానతల కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు చేయూతనందించడమే లక్ష్యంగా హమ్‌దర్ద్ ఫౌండేషన్ తన సేవలను కొనసాగిస్తోంది. విద్య, వైద్యం, వివాహాలు, అత్యవసర ఆర్థిక అవసరాలు వంటి వివిధ సందర్భాల్లో సాధ్యమైనంత మేరకు సహాయం అందించాలనే సంకల్పంతో ముందుకు సాగుతోంది. రూ. 10,000 ఆర్థిక సహాయం అందించడం ద్వారా యం.డి. రఫీఖ్ కుటుంబానికి వివాహ వేడుకను కొంతైనా ఆర్థిక భారం తగ్గించుకునే అవకాశం కల్పించిన హమ్‌దర్ద్ ఫౌండేషన్ సేవా కార్యక్రమం స్థానికంగా అభినందనలు వెలబడుతున్నాయి

# సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడితే కఠిన చర్యలు

## - కోరుట్లలో మున్సిపల్ అధికారుల ఆకస్మిక తనిఖీలు 30 వేల జరిమానా

**కోరుట్ల, సెప్టెంబర్ 3 ప్రజాజ్యోతి**

సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిస్థాయిలో అరికట్టేందుకు కోరుట్ల మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టారు. మున్సిపల్ ఇన్‌చార్జి కమిషనర్ అరుణ్ కుమార్ ఆదేశాల మేరకు పట్టణంలోని బిర్యానీ సెంటర్లు, టిఫిన్ సెంటర్లు, స్వీట్ హౌస్‌లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో పలు దుకాణాల్లో వినియోగిస్తున్న సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారికి మొత్తం రూ. 30,000 జరిమానాలు విధించడంతో పాటు ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించారు. అదేవిధంగా ట్రేడ్ లైసెన్స్ రెన్యువల్ చేసుకోని దుకాణదారులను గుర్తించి, వెంటనే తమ ట్రేడ్ లైసెన్స్‌లను రెన్యువల్ చేసుకోవాలని అధికారులు సూచించారు.





**- ప్లాస్టిక్ వాడకం ఆపకపోతే దుకాణాలు సీజ్**

ఈ సందర్భంగా మున్సిపల్ ఇన్‌చార్జి కమిషనర్ అరుణ్ కుమార్ మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను పూర్తిస్థాయిలో నిషేధించాలని స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘిస్తూ ప్లాస్టిక్ వినియోగాన్ని కొనసాగిస్తే భారీగా జరిమానాలు విధించడంతో పాటు అవసరమైతే దుకాణాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. ట్రేడ్ లైసెన్స్ లేని వ్యాపారులు వెంటనే లైసెన్స్ తీసుకోవాలని సూచించారు.



**- చెత్తను తడి, పొడి, హానికర చెత్తగా వేరు చేయాలి**

వ్యాపార కార్యకలాపాల ద్వారా ఉత్పత్తయ్యే చెత్తను తడి చెత్త, పొడి చెత్త, హానికర చెత్తగా వేరు చేసి, దుకాణాల వద్దకు వచ్చే మున్సిపల్ చెత్త సేకరణ వాహనాలకు అందించాలని కమిషనర్ తెలిపారు. నిబంధనలు పాటించని వారిపై ఎస్‌డబ్ల్యూఎం 2026 నిబంధనల ప్రకారం జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. ఈ ఆకస్మిక తనిఖీల కార్యక్రమంలో సానిటరీ ఇన్‌స్పెక్టర్ అశోక్, రికార్డ్ అసిస్టెంట్ జగదీష్, వార్డ్ ఆఫీసర్లు వెంకటేష్, రాజుతో పాటు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.